APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 22-02-2025 | సంపుటి : 15 | సంచిక : 214 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగివార్త న్యూస్ నెట్‌వర్క్





పోటీ నుంచి తప్పకున్న బిఆర్ఎస్

2లో

# ఎవరి పాలన ఏంటో తేల్చుదాం!

- కెసిఆర్, మోడీ, నా పాలనపై చర్చ చేద్దాం
- కెసిఆర్, కిషన్‌రెడ్డికి సిఎం రేవంత్ బహిరంగ సవాల్
- పాలమూరు ప్రాజెక్టులను ఎండబెట్టిన ఘనత కెసిఆర్‌దే
- ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా
- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు
- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



**నారాయణపేట- నీలగిరివార్త :**
పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్ల మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు..మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాధ్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు

మిగతా 2వ పేజీలో...



## మహిళా సంఘాలు కోట్లకు ఎదగాలె..

- మహిళలు ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- నారాయణపేట జిల్లాలో పలు పనులకు శంకుస్థాపనలు

2లో



## గ్రామ స్థాయి నుంచే వ్యూహాలు

- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- 50 మంది ఓటర్లకు ఒక ఇంచార్జీ
- గాంధీభవన్‌లో జూమ్ మీటింగ్
- ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
- ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహాలపై ఇవాళ గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వారితో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలో 42 అసెంబ్లీ నియోజకవర్గాల

మిగతా 2వ పేజీలో...



## రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలి

- యూరియా సరఫరాకు కేంద్రానికి తుమ్మల లేఖ
- అధికారులతో పరిస్థితులపై సమీక్ష

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రైతులకు ఎరువుల కొరత రాకుండా అందు బాటులో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏయే ఎరువుల ఎంతెత అవసరమో స్టాక్ పెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎరువుల సరఫరా లభ్యతపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ సంచాలకులు మాట్లాడుతు, గత 5 సంవత్సరాల్లో అత్యధికంగా 2022-23 యాసంగిలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉన్నదని, దానిని ప్రామాణికంగా తీసుకొని, అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేటట్టు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి ఇప్పటిదాకా కేంద్రం నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ప్రణాళికలు ఇవ్వగా, కేవలము 6.73 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా కాబడినదని, ఇదే విషయాన్ని సీజన్ ఆరంభములో కూడా కేంద్రం ధృష్టికి తీసుకువెళ్లగా, మన రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకొని ఎప్పటికప్పుడు సరఫరా చేసే బాధ్యత తమదని కేంద్రం నుండి భరోసా వచ్చినప్పటికి కేవలం ఫిబ్రవరి మాసములోనే 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా రావడం

మిగతా 2వ పేజీలో...

## భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలి

హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీశ్‌రావు



2లో



## రాష్ట్రంలో అసమర్థపు పాలన

- హైదరాబాద్‌లో తాగునీటికి కష్టాలు
- పాలనలో రేవంత్ సర్కారు విఫలం
- బీఆర్ఎస్ నేత దాసోజు విమర్శలు

**హైదరాబాద్, నీలగిరివార్త :**
రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనతో హైదరాబాద్ ప్రజలు తాగునీటి కష్టాలు పడుతున్నారని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్‌కుమార్ ఆరోపించారు. ప్రజావసరాలు తీర్చడంలో రేవంత్ పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ముదిరిపోతోందన్నారు. ఇబ్రహీం నగర్, బంజారాహిల్స్, రోడ్ నెం.10, ఖైరతాబాద్ అసెంబ్లీ సహా నగరంలోని పలు ప్రాంతాల్లో మూడు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయిందని, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సీఎం ఢిల్లీ చుట్టూ తిరిగే బిజీలో ఉంటే.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ పిరాయింపు కేసులో పదవి కాపాడుకునే పనిలో నిమగ్నమయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో

మిగతా 2వ పేజీలో...

## పదేళ్లపాటు దోచుకున్న కెసిఆర్

- తన కుటుంబాన్ని బంగారుమయం చేసుకున్నారు
- మార్పు తెస్తానని హామీలిచ్చిన రేవంత్...అమలులో విఫలం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిదే విజయమన్న కిషన్ రెడ్డి

**మెదక్ - నీలగిరివార్త :**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం తథ్యమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి మాత్రమే తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినా,ఆచరణలో అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు



దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి.. పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. శుక్రవారం మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ

మిగతా 2వ పేజీలో...


## ప్రశ్నిస్తే హరీష్‌రావుపై కేసులు

- తెలంగాణలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయి
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రేవంత్ రెడ్డి హామీలపై ప్రశ్నిస్తున్నందుకే హరీశ్‌రావుపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ మీడియాతో మాట్లాడారు.ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ నేతలు ప్రజలపై మత్తు మందు చల్లారు. ఏడో గ్యారంటీగా ప్రజా పాలన అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రతీకార పాలన అమలు చేస్తున్నారు. బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై రేవంత్ రెడ్డి కక్ష గట్టి ఓ నేరస్తుడు చక్రధర్‌తో పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారు. అధికారులను పావులుగా వాడుకుని హరీశ్‌రావును ఎంతగా వేధించినా ప్రజల పక్షానే ఉంటారు. హరీశ్‌రావు ఏడు సార్లు సిద్దిపేట నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కొవిడ్ సమయంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. రేవంత్ రెడ్డిలాగా హరీశ్‌రావు ఓటుకు నోటు కేసులో పాలుపంచుకోలేదని అన్నారు. ఏదైనా చేసి దేంట్లోనైనా హరీశ్‌రావును ఇరికించాలని రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డిని హామీలపై ప్రశ్నిస్తున్నందుకే హరీష్ రావుపై కక్ష గట్టారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఎగవేతల



మిగతా 2వ పేజీలో...



## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

- గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీ ఇంటికీ వస్తారు
- ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి

మిగతా 2వ పేజీలో...

## ఆ రెండు కేసులూ కొట్టేయండి

హైకోర్టులో కెటిఆర్ రెండు వేర్వేరు పిటిషన్లు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. బంజారాహిల్స్, ముషీరాబాద్ పీఎస్‌లలో నమోదైన కేసులు కొట్టేయాలని కోరారు. సీఎం రేవంత్‌ను అవమానించారంటూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదుతో బంజారాహిల్స్ లో కేసు నమోదైంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద సీఎం రూ.2500 కోట్లు తీసుకున్నట్లు కేటీఆర్ ఆరోపణలు



మిగతా 2వ పేజీలో...



# భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలి

**హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీశ్‌రావు**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. రాజలింగ మూర్తి ఫిర్యాదు మేరకు భూపాలపల్లి కోర్టు విచారణకు స్వీకరించి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా కేసీఆర్, హరీశ్‌రావు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ జిల్లా కోర్టుకు విచారణార్హత లేకున్నా ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు. భూపాలపల్లి జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి మృతి చెందినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మీడియా ద్వారా తనకు ఈ విషయం తెలిసిందని న్యాయమూర్తి చెప్పారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతిచెందితే ఈ పిటిషన్‌పై ఎలా విచారణ చేపడతామని ప్రశ్నించారు. ఫిర్యాదుదారు మృతి చెందినా విచారణ కొనసాగించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. ఈ మేరకు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. వాదనలు వినిపించేందుకు గడువు ఇవ్వాలని కోరారు. అనంతరం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.



## ఒకే వేదికపై సీఎం రేవంత్ రెడ్డి, డీకే అరుణ

**సీఎం పర్యటనలో చోటుచేసుకున్న ఆసక్తికర దృశ్యం**

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
సీఎం రేవంత్ రెడ్డి నేడు నారాయణపేట జిల్లాలో పర్యటించారు అప్పక్ పల్లిలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సభ్యులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. ఒకే వేదికపై సీఎం రేవంత్ రెడ్డి,బీజేపీ ఎంపీ డీకే అరుణ కనిపించారు. రేవంత్ రెడ్డిపై డీకే అరుణ పలు సందర్భాల్లో విమర్శలు చేస్తుండడం తెలిసిందే! ఈ నేపథ్యం లో, ఇద్దరూ ఒకే వేదికను పంచుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.


# పోటీ నుంచి తప్పుకున్న బిఆర్ఎస్

**జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐఎం నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు.గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా....అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించు కున్నారు. ఇలాగా.. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

# రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలి

**మొదటిపేజీ తరువాయి..**



జరిగిందని తెలిపారు. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్1 న ప్రారంభనిల్వలు 3.08 లక్షల మెట్రిక్ టన్నులను జాగ్రత్తగా సరఫరా చేస్తు, రాష్ట్రం మొత్తం మీద రైతుల అవసరాలకు తగ్గట్టు ఇప్పటిదాకా సరఫరా చేయడం జరిగిందని, ఇకముందు కూడా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1.30 లక్షల మెట్రిక్ టన్నులను అవసరాల మేరకు ఆయా జిల్లాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో మన రాష్ట్రానికి ఈ నెలలో రావాల్సిన యూరియాను వెంటనే ఇతర కంపెనీల ద్వారా సరఫరా చేయుటకు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ మంత్రిని లేఖ ద్వారా తిరిగి కోరడం జరిగింది. మన రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను సరఫరా చేయుటకు కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, కావున రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి అవసరం మేరకే కొనుగోలు చేయాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతులను కోరడం జరిగింది. సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు శ్రీగోపి , కమిషనరేట్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు కోట్లకు ఎదగాలె..

- మహిళలు ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- నారాయణపేట జిల్లాలో పలు పనులకు శంకుస్థాపనలు

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
రాష్ట్రంలోని మహిళా సంఘాలలో ఉన్న మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలు అన్ని విధాల అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మహిళలు సంఘాలలో ఉన్నారు. ఆ సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువులను విక్రయించేందుకు హైదరాబాద్ శిల్పారామంలో విలువైన స్థలంలో ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. త్వరలోనే మహిళా సంఘాలలో మరింత మంది సభ్యులను చేర్పించి కోటి మంది సభ్యులు ఉండేలా



చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలందరూ కోటీశ్వరులు అయ్యే విధంగా తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా మొదటగా ప్రతి జిల్లా కేంద్రంలో పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు ఇస్తామన్నారు. మహిళాసంఘాలలోఉన్న సభ్యులకు ఒక్కొక్కరికి ప్రతి ఏటా రెండు జతల చీరలను అందజేస్తామన్నారు.ఇందు కోసం 1000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పారు. 1000 కోట్ల మెగావట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామన్నారు. ఆర్టీసీలో ప్రైవేటు బస్సుల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించడం వల్ల ఇప్పటికే 600 మంది మహిళలు బస్సుల యజమానులుగా ఉన్నారని అన్నారు. దేవాలయాలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో? విద్యాలయాలకు కూడా అంతే ప్రాథమిక ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల నిర్వహణ విషయంలో బాధ్యతలు తీసుకోండి అని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు సక్రమంగా రాకుంటే కలక్టర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలి మిగతా సమయాల్లో అందరం కలిసికట్టుగా పార్టీలకు అతీతంగా ప్రజల సంక్షేమం కోసం కృషి చేద్దామని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పాలమూరు ఎంపీ డీకే అరుణ,నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు శ్రీహరి, వంశీకృష్ణ, ఈ ర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి పాలన ఏంటో తేల్చుదాం!

**మొదటిపేజీ తరువాయి..**
పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏ గ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నె÷-టటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నో= ంత్తలేదు. నా మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేసానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయలైనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తా. జిల్లా ప్రజల రుణం తీరచ్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని ఆదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృక్పథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది.. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం.. మీరు వినియోగించుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యంఅందాలి. మారుమూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల లోటు రానివ్వం అని రేవంత్ అన్నారు.

# పదేళ్లపాటు దోచుకున్న కెసిఆర్

**మొదటిపేజీ తరువాయి..**
ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఆరోపించారు. రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసామని.. మిగిలిన యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి రూ 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలపై రేవంత్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పోయి రేవంత్ వచ్చిన కూడా ప్రజల బతుకులు మారడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అవినీతికి పెద్దపీట వేశారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో మంచి పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంచి పాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

# గ్రామ స్థాయి నుంచే వ్యూహాలు

**మొదటిపేజీ తరువాయి..**
బాధ్యులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇంచార్జీలు, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్ యుఐ సేవాదళ్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు. జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్నినిర్వహించాలని అన్నారు. 50 మంది ఓటర్లకు ఒక ఇంచార్జీని నియమించాలని తెలిపారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్, నాయకులు గ్రామ స్థాయి నుంచి వ్యూహాలు రచించాలని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉన్న వాళ్లను కూడా ఓట్లు వేయించేలా బాధ్యత తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు పూర్తి స్థాయిలో ఎన్నికల వ్యూహంతో పని చేయాలని అన్నారు. మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్లను కూడా ప్రాధాన్యత తీసుకోవాలని అన్నారు. ఎలిమినెట్ సిస్టమ్ లో ఓట్ల లెక్కింపు ఉన్నందున ప్రతి ఓటు కీలకం అని తెలిపారు.ఓటర్ మ్యాపింగ్ ఓటర్లను ప్రత్యేకంగా కలవడం, వాళ్లను గ్రామ స్థాయి నుంచి బూత్‌కు తీసుకళ్లడం లాంటి అంశాలు చాలా కీలకమని పేర్కొన్నారు. ఎక్కడా నిర్లక్ష్యంగాఖు ఉండకూదని గాంధీ భవన్ నుంచి కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.

**ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి: మీనాక్షి**
నటరాజన్ ఈ ఎమ్మెల్సీ ఎన్నిక చాలా కీలకమైదని, ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్సీ స్థానాలను నిలబెట్టుకోవాల్సి అవసరం ఉందన్నారు. పార్టీని యువతోకి తీసుకెళ్లి విజయం సాధించేలా కష్టపడాలని నాయకులు, కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు.

# ప్రశ్నిస్తే హరీష్‌రావుపై కేసులు

**మొదటిపేజీ తరువాయి..**
రేవంత్ రెడ్డి అన్నందుకు మానకొండూరు పీఎస్‌లో కేసు పెట్టారు. యాదాద్రిలో రేవంత్ రుణ మాఫీ ఒట్టు పెట్టి మాట నిలుపుకోనందుకు హరీష్ రావు ప్రశ్నిస్తే అక్కడ కూడా కేసు పెట్టారు. ఇలా చిన్న చిన్న అంశాల్లో హరీశ్‌రావుపై కేసులు పెడుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు రేవంత్ అడుగులకు మడుగులొత్తుతున్నారు. పంజాగుట్ట కేసులో హరీశ్‌రావు దగ్గర కేవలం మూడు నెలలు పనిచేసిన వంశీని డీసీపీ చేసిన టార్చర్ అంతా ఇంతా కాదు. హరీశ్ రావు పేరు చెప్పాలని లేదంటే చంపేస్తామని డీసీపీ విజయ్ కుమార్ బెదిరించారు. నేను కూడా ఐపీఎస్ అధికారిగా పని చేశాను. సీఎంలు ఒత్తిడి చేసినంత మాత్రాన ఐపీఎస్ అధికారి పక్షపాతంతో వ్యవహరిస్తారా..? ఒత్తిడికి తలొగ్గలేమని చెప్పి విజయ్ కుమార్ లాంటి వాళ్ళు ఉద్యోగాలను వదిలివేయడం మంచిది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.చక్రధర్‌పై రకరకాల కేసులు ఉన్నాయి. లైంగిక దాడి వంటి తీవ్ర నేరారోపణలు చక్రధర్‌పై ఉన్నాయి. 1900 మందిని ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన కేసు చక్రధర్‌పై ఉంది. కిడ్నాప్ కేసు కూడా చక్రధర్‌పై ఉంది. చక్రధర్ రేవంత్ ప్రోద్భలంతోనే హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు పెట్టారు. మొదట హైకోర్టులో రిట్ వేసి చక్రధర్ విత్ డ్రా చేసుకున్నారు. ఆ తర్వాత పంజాగుట్టలో ఫిర్యాదు చేయగానే కొన్ని గంటల్లోనే హరీశ్‌రావుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటి నుంచి హరీశ్‌రావు, ఆయన అనుచరగణంపై పోలీసులు కక్ష గట్టి వ్యవహరిస్తున్నారు అని ఆర్ఎస్పీ తెలిపారు.

# ఆ రెండు కేసులూ కొట్టేయండి

**మొదటిపేజీ తరువాయి..**
చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్త బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో బాణసంచా కాల్చినందుకు ముషీరాబాద్ పీఎస్‌లో కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఎలాంటి కారణాలు లేకుండా పోలీసులు కేసులు నమోదు చేశారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. సీఎంను దురుద్దేశ పూర్వకంగా అవమానించలేదని.. తన వ్యాఖ్యలతో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లలేదన్నారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు మార్చి 18కి వాయిదా వేసింది.



# అసలు తప్పెవరిది?

- అధికారులదా? నాయకులదా?
- నేతల వల్లే అధికారులు తప్పులు చేస్తున్నారా?
- అధికారులు నేతలతో తప్పులు చేయిస్తున్నారా?
- చర్చనీయాంశంగా సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- నేతలే తప్పులు చేయిస్తున్నట్లు పరోక్షంగా ఒప్పుకోలు
- విత్తు ముందా చెట్టు ముందా? అన్నట్లు ఇరుపక్షాల్లో కుంపటి
- ఈ విషయంలో చంద్రబాబు, రేవంత్ నిర్ణయాల్లో వైవిధ్యం
- నిజానికి ఇది రెండు వైపులా జరుగుతున్న తప్పేనన్న భావన

**బ్యూరోచీఫ్, నీలగిరివార్త :**
రాజకీయ నేతలు అధికారులతో తప్పులు చేయిస్తున్నట్లు ఐఏఎస్, ఐపీఎస్, అఖిలభారత సర్వీసు అధికారుల తీరుతెన్నులపై తెలంగాణ ముఖ్యమంత్రి ఆసక్తికరమైన అంశాన్ని లేవనెత్తారు. అధికారులు తమతో తప్పులు చేయించరాదని, నిస్పక్షపాతంగా ఉండాలని రేవంత్ రెడ్డి అనడం ఆహ్వానించదగ్గ పరిణామం. యాదృచ్ఛికమైన అంశం ఇంకోటి ఉందిక్కడ. రేవంత్‌రెడ్డికి రాజకీయ గురువుగా భావించే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఖరి ఈ విషయంలో పూర్తి వ్యతిరేకం! రెడ్‌బుక్ పేరుతో ఇప్పటికే ఏపీలో అరాచకం సృష్టిస్తున్న ఆయన తమది రాజకీయ పాలనేనని మొహమాటం లేకుండా పచ్చిగా బహిరంగంగానే మాట్లాడుతుంటారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ రాసిన పుస్తకావిష్కరణ సభలో రేవంత్ అఖిలభారత సర్వీసు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయ నేతలు ఒక తప్పు చేయాలంటే అధికారులు మూడు తప్పులు చేద్దామంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా రాజకీయ నేతలు అధికారులతో తప్పులు చేయిస్తున్నారని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ పాయింట్ ఆధారంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తదితరులు విమర్శలు చేశారు. విత్తు ముందా? చెట్టు ముందా? అన్నట్లు నేతల కారణంగా అధికారులు తప్పులు చేస్తున్నారా? లేక అధికారులు నేతలతో తప్పులు చేయిస్తున్నారా? చర్చనీయాంశం. నిజానికి ఇది రెండువైపుల నుంచి జరుగుతున్న తప్పే. రాజకీయ నేతలు అధికారంలోకి వచ్చేంత వరకూ ఒకలా ఆ తరువాత అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఇంకోలా ప్రవర్తిస్తున్నారన్న విమర్శ ఉంది. ఎన్నికల్లో గెలుపునకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అధికారం దక్కితే పెట్టిన ఖర్చును ఎలాగోలా చక్రవడ్డీలతో రాబట్టుకోవాలని నేతలు యత్నిస్తూంటారు. ఈ క్రమంలో అధికారులు తమ మాట వినేలా చేసుకునేందుకు నేతలు అన్ని పన్నాగాలు పన్నుతూంటారు. చెప్పినట్లు వినని అధికారిని శంకరగిరి మాన్యాలు పట్టించేందుకూ వెనుకాడరు. ఇదిలా ఉంటే ఇంకోవైపు కొందరు అధికారులు ముఖ్యమంత్రిని తెగ పొగుడుతూంటే కొందరు మంత్రులతో గిల్లికజ్జాలకు దిగుతుంటారు. ముఖ్యమంత్రి, మంత్రి ఎవరైనా సమర్థులైన అధికారులను విస్తృత ప్రజా ప్రయోజనాల కోసం వాడుకోగలుగుతున్నారా? అంటే కొంచెం ఆలోచించాల్సి వస్తుంది. రాజకీయ నేతల్లో మాదిరిగానే అధికార యంత్రాంగంలోనూ రాజకీయాలు,వర్గాలు ఉన్నాయన్నది నిజం. ఉత్తరాది, దక్షిణాది, కులం, ఒకే రాష్ట్రంలోని ప్రాంతం వంటి అంశాల ఆధారంగా అధికారులు ఒకరినొకరు విభేదించుకున్న సందర్భాలు బోలెడు. నిజానికి ఇది రెండువైపుల నుంచి జరుగుతున్న తప్పే. రాజకీయ నేతలు అధికారంలోకి వచ్చేంత వరకూ ఒకలా ఆ తరువాత అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఇంకోలా ప్రవర్తిస్తున్నారన్న విమర్శ ఉంది. ఎన్నికల్లో గెలుపునకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అధికారం దక్కితే పెట్టిన ఖర్చును ఎలాగోలా చక్రవడ్డీలతో రాబట్టుకోవాలని నేతలు యత్నిస్తూంటారు. ఈ క్రమంలో అధికారులు తమ మాట వినేలా చేసుకునేందుకు నేతలు అన్ని పన్నాగాలు పన్నుతూంటారు. చెప్పినట్లు వినని అధికారిని శంకరగిరి మాన్యాలు పట్టించేందుకూ వెనుకాడరు. ఇదిలా ఉంటే ఇంకోవైపు కొందరు అధికారులు ముఖ్యమంత్రిని తెగ పొగుడుతూంటే కొందరు మంత్రుల తో గిల్లికజ్జాలకు దిగుతుంటారు. ముఖ్యమంత్రి, మంత్రి ఎవరైనా సమర్థులైన అధికారులను విస్తృత ప్రజా ప్రయోజనాల కోసం వాడుకోగలుగుతున్నారా? అంటే కొంచెం ఆలోచించాల్సి వస్తుంది. రాజకీయ నేతల్లో మాదిరిగానే అధికార యంత్రాంగం లోనూ రాజకీయాలు,వర్గాలు ఉన్నాయన్నది నిజం. ఉత్తరాది, దక్షిణాది, కులం, ఒకే రాష్ట్రంలోని ప్రాంతం వంటి అంశాల ఆధారంగా అధికారులు ఒకరినొకరు విభేదించుకున్న సందర్భాలు బోలెడు ఉన్నాయని రాజకీయపరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## రాష్ట్రంలో అసమర్థపు పాలన

**మొదటిపేజీ తరువాయి..**
సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. బీఆర్ఎస్ హయాంలో నీటి సమస్యలు ఏనాడూ ఉత్పన్నం కాలేదని పేర్కొన్నారు. పదేళ్లు ఏ సమస్య రానిది.. ఇప్పుడెందుకు వస్తున్నదని ప్రశ్నించారు. సర్కారు వైఫల్యం వల్లే నీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. మహిళలు తాగునీటి కోసం రోడ్లపై నిరసనలు చేసిన రోజులను మళ్లీ తీసుకువస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. రాజకీయ నాటకాల కంటే సుపరిపాలనపై దృష్టిపెట్టాలని హితవు పలికారు. హైదరాబాద్ ప్రజలు మరింతగా ఇబ్బందులు పడకుండా తక్షణమే నీటి సమస్య పరిష్కరించాలని, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

**మొదటిపేజీ తరువాయి..**
హరీశ్‌రావు సూచించారు. ఈరోజు గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి విషమం..?





**కూకట్ పల్లి ఫిబ్రవరి 21 నీలగిరి వార్త**

బిఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న ట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మాగంటి గోపీనాథ్ గతకొద్ది రోజులు గా కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. దీంతో గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స తీసుకుంటున్నారు. అయితే, గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి మరింత విషమం గా ఉన్నట్టు తెలుస్తోంది. గత నాలుగు రోజుల నుంచి ఆయన పరిస్థితి చాలా విషమంగా ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కానీ ఆయ న పరిస్థితి ఆందోళనకరం గా ఉందని అనధికారికంగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. నిన్న మధ్యాహ్నం మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. కేసీఆర్ ఏఐజీ ఆస్పత్రికి వెళ్లడానికి కారణం వైద్య పరీక్షలు కాదని గోపీనాథ్ ను పరామర్శించడానికని తెలుస్తోంది. కిడ్నీ సమస్యే కారణమా.కొన్నాళ్ల క్రితం అనారోగ్యం కారణంగా ఆస్పత్రికి వెళ్లగా. కిడ్నీ ఫెయిల్యూర్ అని పరీక్షల్లో తేలింది. అప్పటి నుంచి ట్రీట్ మెంట్ తీసుకుంటూనే ఉన్నారు.


## హైడ్రాను మూసి వేయడానికి ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది హైకోర్టు ఘాటు వాక్యాలు



**కూకట్ పల్లి ఫిబ్రవరి 21 నీలగిరి వార్త**

సరియైన విచారణ నిర్వహించకుండా వారాంతరాల్లో కూల్చివేతలకు పడుతున్నారు . తెల్లవారుజామున నాలుగు గంటల కు ప్రహరీ గోడ కూల్చివేతపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. దోపిడి దొంగలు మాత్రమే అలా వ్యవరిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు అలా చేయరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అని వ్యాఖ్యానించింది. ఆక్రమణలు స్వాధీనానికి అనుమతి లేని భవనాల కూల్చివేతకు ఏ మాత్రం వ్యతిరేకం కాదని కోర్టు అభిప్రాయపడింది. జీవో 99 కు విరుద్ధంగా వెళ్తే దాన్ని రద్దుచేసి హైడ్రాను మూసి వేయడానికి ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుందని హైకోర్టు ఘాటుగా హెచ్చరించింది. సంగారెడ్డి పటాన్ చెరువు లో అక్రమంగా షెడ్ కూల్చివేశారని దాఖలైన పిటిషన్ పై జస్టిస్ కె లక్ష్మణ్ విచారణ చేపట్టారు. ఆధారాలు లేకుండా చర్యలు తీసుకోవద్దని తెలిపింది విచారణమార్చి ఐదుకు కోర్టు వాయిదా వేసింది.

## హైదరాబాద్ నగరంలో ఆధార్ కార్డ్ బర్త్ సర్టిఫికెట్ల దందా...




**కూకట్ పల్లి ఫిబ్రవరి 21 నీలగిరి వార్త**

హైదరాబాద్ నగరంలో విద్యార్థుల తల్లిదండ్రులకు నిద్ర కరువైంది ఓవైపు కేంద్ర ప్రభుత్వం చెప్పిందంటూ పాఠశాలలు అపార్ ఐడి కోసం విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి పెంచుతున్నాయి. కావలసిన పత్రాలు అందజేద్దామని స్కూల్ కి వెళ్తే ఆధార్ కార్డు జనన ధ్రువీకరణ పత్రంలో పేర్లు సరిపోలట్లేదు అని కొంతమంది పిల్లలకు ఆధార్ కార్డులు లేవు అని అలాంటి వారందరితో మీ సేవ కేంద్రాలు కిక్కిరిసిపోతున్నాయి. ఇదే అదనగా తీసుకొని దళారులు రెచ్చిపోతున్నారు. జనన ధ్రువీకరణ పత్రానికి 7 వేల నుండి 10 వేలు ఆధార్ కార్డు సవరణకు 5 వేల నుండి 6 వేలు అంటూ కొన్నిచోట్ల దందా కొనసాగిస్తున్నారు. జిహెచ్ఎంసిలో అవసరం లేని డాక్యుమెంట్లను అడుగుతూ ఆయా దరఖాస్తులను వారు తిరస్కరిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే పెండింగ్లో 9 వేల దరఖాస్తులు కోటి ప్రసూతి ఇతర ఆసుపత్రులకు కాన్పుల కోసం వివిధ జిల్లా నుంచి పేద మధ్య తరగతి కుటుంబాలు వస్తుంటాయి. ఆసుపత్రులలోని కొందరు సిబ్బంది జిహెచ్ఎంసికి ఇచ్చే ఆన్ లైన్ రికార్డుల్లో తల్లిదండ్రుల పేర్లను తప్పుగా నమోదు చేస్తున్నారు. కొన్నేళ్లుగా పాఠశాలలోనూ ఆధార్ కార్డు కోసము సర్టిఫికెట్ లోని తప్పులను సవరించుకోవాల్సిన ఇబ్బందికర పరిస్థితి తలెత్తుతుందని వారు వాపోయారు. అప్పుడు జిల్లాల నుంచి అర్జీ చేసుకుంటే జిహెచ్ఎంసి అధికారులు తిరస్కరిస్తున్నారు ఇక్కడికి వచ్చి అప్లికేషన్ సమర్పించి మధ్యవర్తి ద్వారా ముడుపులు చెల్లించుకుంటే కానీ సర్టిఫికెట్ జారీ అవ్వదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని 30 సర్కిల్ లో కలిపి మొత్తం జిహెచ్ఎంసి వద్ద సవరణ కేటగిరీలో 9వేల దరఖాస్తులు పెండింగ్లో ఉండడం ఇందుకు నిదర్శనం అని తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు మేల్కొని ఇటువంటి దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 21 నీలగిరి వార్త**

నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత వేసి గెలిపించగలరని కోరుతూ ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు నీరుకుళ్ళ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని, %+ూ% 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి ముఖ్యులని అన్నారు. ఓటర్ల వారి అభిప్రాయ సలహాలు తీసుకొని మొదటి ప్రాధాన్యత ఓటు (1) బిజెపికి వేయాలని ప్రతి ఒక్క ఓటర్లకు విన్నవించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం బలవంతుల రాజు వంగాల బుచ్చిరెడ్డి టింగిలికారి సత్యనారాయణ బయ్య పైడి ఆచార్య అల్లి మహేందర్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

**కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన**

**ఆడపిల్లలను తక్కువ మగ పిల్లలు ఎక్కువగా చూడవద్దు**

**సమానమైనటువంటి విద్యను అందించాలి**

**బాలికలు విద్యను కొనసాగించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలి**

**గుడ్ యూనివర్స్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన**

**గుడ్ యూనివర్స్ ఎన్జీవో సంస్థను అభినందించిన ఏఎస్పీ మౌనిక**

**ప్రణాళిక బద్ధంగా చదవాలి బాలికలకు చదివే ఆస్తి**





**దేవరకొండ నీలగిరి వార్త**

బాలికలు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఏ ఎస్ పి పి.మౌనిక అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ, జిల్లా మహిళా సాధికారత కేంద్రంలో భాగంగా గుడ్ యూనివర్స్ ఎన్జీవో సహకారంతో శుక్రవారం దేవరకొండ పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత ఆహార నియమాల గురించి కిశోర బాలికలు రుతుక్రమంలో వచ్చే సమస్యలను ఎదుర్కొనే విధంగా జాగ్రత్తల గురించి వివరించడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి, పి. మౌనిక (ఐపీఎస్) మాట్లాడుతూ పుట్టిన ప్రతి ఆడపిల్లను చదివించి వారిని సామాజికంగా ఆర్థికంగా ఎదగడానికి దోహదం చేయాలని తెలిపారు. నేడు ఆడపిల్లల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఉచిత విద్య ఉన్నత విద్య వరకు ఏర్పాటు చేసిందని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కిశోర బాలికలకు శానిటరీ నాప్కిన్స్ , పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో దేవరకొండ సిడిపిఓ చంద్రకళ ఏ సి డి పి ఓ లు అనురాధ, ఖతీజాబేగం, ఎంఈఓ మాతృ నాయక్, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేబాక, ఎన్జీవో నిలోఫర్, జిల్లా మహిళా సాధికారత సభ్యులు రేబిక ,శ్రీదేవి, భాగ్యరాణి, ఐసీడీఎస్ సుపర్వైజర్స్,స్కూల్ టీచర్స్, మరియు అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం తో పాటు రథోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది భక్తులతో కోదండపురం గ్రామం జనసంద్రమైంది. అనేక వందల సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి పురాతన దేవాలయం ప్రతి సంవత్సరం వార్షికోత్సవంలో భాగంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది.గుడిపల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామంలో అంగరంగ వైభోగంగా నిర్వహించిన పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి' కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యేని ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి,శాలువాతో సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గ ప్రజలంతా సుఖశాంతులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించడం జరిగింది.



ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి నిరుపేదలకు అండగా నిలుస్తాం అన్నారు.మా ప్రజా ప్రభుత్వ ప్రయత్నానికి ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాజీ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, డైరెక్టర్స్ పోచం రెడ్డి సైదిరెడ్డి, పోలే ఇందిరా మహేందర్, బొడ్డుపల్లి వెంకటరమణ చారి, నక్క బిక్షం, ఇంద్రకంటి లక్ష్మయ్య, పాల బోయిన వెంకటయ్య, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మణిపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్య నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీలు తెర సత్యం రెడ్డి, పాలింక,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, గుడిపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడు గురువయ్య యాదవ్, ఆంజనేయ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భోగి ఈదయ్య , మాజీ ఎంపీటీసీ రామావత్ జగన్ నాయక్ ,మాజీ సర్పంచ్ పరమేష్ యాదవ్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కె.మాధవరావు, ప్రధాన అర్చకులు కొమదురు శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరికృష్ణపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

**-కావాలని అధికార పార్టీ నాయకులను బదనాం చేస్తున్న మీడియా చానళ్లు**

**-ముక్కు రోజు రాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు**

**దేవరకొండ నీలగిరి వార్త**

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ పై వచ్చిన ఆరోపణలు అవాస్తమని ఇందులో స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు కిన్నెర హరికృష్ణపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ చేసిన ఆరోపణలు అవాసమని దేవరకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కు రోజు రాజు అన్నారు, శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చందంపేట మండలం లోని 4 గ్రామాల మాజీ సర్పంచ్ లు తమ గ్రామాలలో 2022-2023 సంవత్సరం లో పల్లె ప్రకృతి వానలు మరియు బృహత్ వనాల పనులకు



సంబంధించిన బిల్లులు వారి పదవి కాలంలో ఉన్నప్పుడు పని చేసిన వాటికి ఎంబి ద్వారా వారికి “చెక్ పవర్” ఉన్నందున కొంత బిల్లు లు తీసుకున్నారు,

అనంతరం మిగిలిన పెండింగ్ బిల్లులు గత ప్రభుత్వం విడుదల చేయలేదు, కాలక్రమేనా వారి పదవి కాలం పూర్తయిన తర్వాత గ్రామ పంచాయతీ ఖాతాలో “బిల్లులు” జమ చేస్తే కొత్తగా ఎన్నికైన పాలక వర్గం మరియు సర్పంచ్ లు తమకు ఇవ్వరని భావించి. చట్టపరంగా ఎంబి రికార్డులు ఉన్నందున మాజీ సర్పంచులు “కిన్నెర ట్రేడర్స్” ద్వారా వారికి బిల్లులు చెల్లించాలని ఎంపీడీవో కి వ్రాత పూర్వకంగా మాజీ సర్పంచులు విన్నవించుకున్నారు,

తదనంతరం ఎంపీడీవో సైతం జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ పిడి కి వివరించగా “ట్రేడర్” ద్వారా తీసుకునే అవకాశం ఉన్నందున “ కిన్నెర ట్రేడర్స్” ద్వారా బిల్లులు చెల్లించడం జరిగింది. ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదు కావాలని కొందరు అగ్రకులాల నాయకులు తమ నాయకుని ఎదుగుదలను చూడలేక లేనిపోని అబండాలు వేసి కాంగ్రెస్ పార్టీకి మాయని మచ్చ తీసుకొస్తున్నారని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కు రోజు రాజు అన్నారు,

కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న అసమ్మతి నేతలు, మరియు ఎమ్మెల్యే కు గిట్టని వారు, ప్రతిపక్ష పార్టీతో చేతులు కలిపి ఉద్దేశ్యపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే ను , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ బద్నామ్ చేయడానికి కుట్రలు పన్నినారు. ఆయన అన్నారు, కార్యక్రమంలో దేవరకొండ, చింతపల్లి, చందంపేట, కొండమల్లేపల్లి, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మంగ్య నాయక్, మహమ్మద్ ఇస్మాయిల్, కొండ్రపల్లి సుజిత్ యాదవ్, దుబ్బాచరణ్, నేనావత్ మోతిలాల్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, రసీల్ , వైయస్ కరుణాకర్ , తదితరులు పాల్గొన్నారు,

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**నా పార్టీయే ఉపాధ్యాయ ఉద్యోగుల పార్టీ**

**పింగళి శ్రీపాల్ రెడ్డి నీ గెలిపిస్తే మొదటి పోరాటం పెండింగ్ బిల్స్ పైనే**

**మ్యానిఫెస్టోలో ప్రధానమైన ఆరు డిమాండ్లు పరిష్కారానికి హామీ**

**ప్రమోషన్లు బదిలీలు పిఆర్టియు పోరాటం వల్లే**

**దేవరకొండ నీలగిరి వార్త**

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి పోటీ చేస్తున్న పింగళి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిఆర్టియు టీఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వెంకటరెడ్డి తెలిపారు. పి ఆర్ టి యు టీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు డివిఎస్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన వివిధ మండలాల అధ్యక్షులతో కలిసి స్థానిక పెంచనర్స్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల లో ప్రతి ఉపాధ్యాయుడు పింగళి శ్రీపాల్ రెడ్డి ఓటు వేసి గెలిపించి శాసనమండలికి పంపాలని ఎదురుచూస్తున్నారని అన్నారు. పెండింగ్ సమస్యలు చాలా ఉన్నాయని వాటిని పోరాటాల ద్వారా ఎన్నో జీవోలను తీసుకువచ్చినది అతిపెద్ద సంఘం టీఎస్ పిఆర్టియు అని తెలిపారు. ఉపాధ్యాయులకు అధ్యాపకులకు బాసటగా ఉంటూ వారి సమస్యలే ఎజెండాగా ఆయన కంకణ భద్ధుడు అయ్యాడని అయ్యారని తెలిపారు. ప్రస్తుతం పోటీ చేస్తున్నటువంటి ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో ఏదో ఒక పార్టీలో కండువా కప్పుకొని ఉంటారని అపవాదు ఉన్నదని పింగళి శ్రీపాల్ రెడ్డి మాత్రం నామినేషన్ వేసిన రోజే ఏ పార్టీలో చేరను నా పార్టీ ఉపాధ్యాయ ఉద్యోగ పార్టీ అని ఆరోజే ప్రకటించారని ఆయన తెలిపారు. పోరాటాల ద్వారా ప్రభుత్వం దిగి రాకపోతే కచ్చితంగా పోరాటాలకు సిద్ధం అని ప్రకటించిన ఏకైక వ్యక్తి పింగళి శ్రీపాల్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో నామినేషన్ వేసిన రోజే మేనిఫెస్టోలో ప్రధానమైనటువంటి ఆరు డిమాండ్లను చేర్చడం జరిగిందని ఏ ఉపాధ్యాయుడైన సర్వీస్ చేసి బెనిఫిట్ పొందకుండా పదవి వివరణ పొందుతున్నాడు అంటే ఎన్నో పోరాటాలు చేసి అన్ని బెనిఫిట్స్ రిటైర్డ్ కు పొందే విధంగా సంఘం పని చేసిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని ఎన్కాష్మెంట్ జిపిఎఫ్ రిటైర్మెంట్స్ లేవని ఏది ఏమైనా నా మొదటి పోరాటం పెండింగ్ బిల్స్ పైనే ఉంటుందని ఖరాఖండిగా చెప్పిన వ్యక్తి శ్రీపాల్ రెడ్డి అని తెలిపారు. ఒక్కొక్క పాఠశాలలో వెళ్లి ప్రచారం చేస్తున్న సమయంలో ఉపాధ్యాయులు రెండు సంవత్సరాలుగా మెడికల్ బిల్లులు లేవని ,జిపిఎఫ్ లేవని రిటైర్మెంట్స్ అయినా బెనిఫిట్స్ లేవని అంటున్నారని ఈ రకమైన పరిస్థితి ఎప్పుడూ లేవు ఆ యొక్క జీవోలను సాధించిన సంఘం పిఆర్టియు అని పేర్కొన్నారు .భవిష్యత్తులో మెరుగైన పిఆర్సి రాబోతుందని 30% పిఆర్సి తెచ్చిన సంఘం పిఆర్టియు అని ఆయన తెలిపారు. 9 సంవత్సరాల లో ప్రమోషన్స్ ఇవ్వకుంటే అప్పటి మొండి ప్రభుత్వంపై పోరాటాలు చేసి 23 వేల మంది పట్టా ప్రమోషన్స్ 30 వేల మందికి బదిలీలు చేసిన చరిత్ర పి ఆర్ టి యు



శ్రీపాల్ రెడ్డి కు ఉందని తెలిపారు. హెల్త్ కార్డులను పిఆర్సి డిఏలతో పాటు గురుకులాలకు సంబంధించినటువంటి 010 బడ్జెట్ జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉన్నదని ,మోడల్ స్కూల్లో కూడా జీరో వన్ జీరో అదేవిధంగా నేషనల్ సర్వీస్ , కేర్ టేకర్స్ గా టీచర్లేపని చేస్తున్నారని కనుక ఆ మూడు ప్రధానమైనటువంటి డిమాండ్లను అధిగమిస్తామని ఆయన తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి ,సుంకరి బిక్షం గౌడ్, కాలం నారాయణరెడ్డి, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, బాసిరెడ్డి రవీందర్ రెడ్డి , పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు కోర్ర లోక్యా నాయక్, ధర్మానాయక్ మూలా అంజయ్య ,చంద్రశేఖర్ శేఖర్ దామోదర్, నారాయణ సింగ్, రఘు వర్ధన్ రావు, శంకర్, నామని గంగాధర్, శివ నక్క వెంకట్,మద్దిమడుగు క్రాంతి కుమార్ ,అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలైనా ఇస్తాం సెల్ టవర్ పనులు నిలిపివేయ్యాలి

**నర్స్ ఖేడ్ వద్ద స్థానికుల ఆందోళన**

**ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 21:

మెదక్ పట్టణంలోని నర్సికేడు వార్డులో ఎయిర్టెల్ సెల్ టవర్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఎందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యంతోనే మూడు పువ్వులు ఆరు కాయలుగా వారు లంచాలు తీసుకొని సెల్ టవర్కు మద్దతునిస్తూ నిర్మించుకొమ్మని చెప్పినట్లు సెల్ టవర్ అధికారులు నిరూపిస్తున్నారు.ఈ సెల్ టవర్ వల్ల మా పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది అవుతుందని అవసరమైతే గుండెపోటు కూడా రావచ్చని ఈ నర్సికేట్ నివాసితులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో ధర్నాలు చేశారు.మా ప్రాణాలు అయినా ఇస్తామని సెల్ టవర్ ఆపివేస్తామని నర్సిఖేడ్ నివాసితులు తేల్చి చెప్పారు. ప్రజామోదానికి వ్యతిరేకంగా పనిచేయొద్దంటూఅధికారులకు వార్నింగ్ ఇచ్చారు. ఈ సెల్ టవర్ పనులు నిలిపివేయా లని ఆదేశించిన ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రం ఇచ్చారు. మా ప్రాణాలైనా ఇస్తాం సెల్ టవర్ వేయనివ్వమని స్థానికులు మండిపడ్డారు.ఏయిర్ టెల్ సంస్థ నిర్వాహకులు మెదక్ పట్టణంలోని నర్స్ ఖేడ్ కాలనీ లో ఇళ్లమధ్య ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు అడ్డుకున్నారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బిష్మించు కూర్చున్నారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండేల నర్సింలు మాట్లాడుతూ సెల్ టవర్ విషయమై గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్నామన్నారు. అధికారులను కలిసి మా కాలనిలో సెల్ టవర్ నిర్మాణం చేయొద్దంటూ పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేశామన్నారు.టవర్ వేస్తె దాని ద్వారా వచ్చే రెడియేషన్ తో కాలనీ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు న్నాయన్నారు.కంపెనీ నిర్వాహకులు పోలీసులను పెట్టి మరీ సెల్ టవర్ ఏర్పాటు చేయించడం తగదన్నారు. టవర్ ఏర్పాటు విషయమై స్థానికంగా ఉన్న ఎంపీ రఘునందన్ రావు దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎంపీ ప్రజా ప్రమాదాలకు వ్యతిరేకంగా పనిచేయొద్దంటూ అధికారు లకు వార్నింగ్ ఇచ్చారు.సెల్ టవర్ పనులు వెంటనే నిలిపివేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానికులు చింతలరమేష్,వనం యేసయ్య,కండేల రాములు, గంగాధర్,గోపయ్య,పాపయ్య, పోచయ్య,నాగరాజు,నవీన్, దాసు,సూరి,యేసు లతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# తెలుగు భాషను నిర్లక్ష్యం చేయొద్దు

**నలంద కళాశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

అంతర్జాతీయ మాతృభాషా నిర్లక్ష్యం చేయొద్దని నలంద కళాశాల ప్రిన్సిపాల్ సంగ్రామ్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని నలంద జూనియర్, డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఆంగ్ల భాషను నేర్చుకోవాలి కానీ, మన మాతృభాష అయిన తెలుగును నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్థులకు సూచించారు. ప్రపంచంలో ఎన్నో భాషలున్నా.. అందులో మాతృభాషా చాలా గొప్పదన్నారు. మాతృభాష తల్లితో సమానమని, పసికందుకు తల్లిపాలు ఎంత ముఖ్యమో.. విద్యార్థులకు మాతృభాష అంతే అవసరమని వివరించారు. మాతృభాషను మరువనంత వరకు విద్యార్థులు విజయాల బాటలో విహరిస్తారని అన్నారు. అనంతరం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాల విద్య సంస్థల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి బీజేపీ ప్రభుత్వం ప్రోత్సాహకం

## బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ లక్ష్మీనరసింహ లెమన్ సప్లయర్స్ వ్యాపార సముదాయాన్ని బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతివృత్తులు, కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి ప్రోత్సాహకాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధిని కల్పించుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. విశ్వకర్మ యువజన ద్వారా లబ్ధి పొంది లెమన్ సప్లయర్స్ వ్యాపార సముదాయాన్ని నెలకొల్పడం శుభసూచికమన్నారు. ఈ సందర్భంగా నిర్వాకుడు గొంటి లక్ష్మణ్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారుడు గొంటి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్రమంత్రి బండి సంజయ్ బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ కోల కృష్ణ స్వామి నాయకులు రెగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలో మీడియాతో మాట్లాడిన ముఖ్యాంశాలు





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 21:

మెదక్ పట్టణంలోని మాయా గార్డెన్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి,మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంలు మారారే గానీ తెలంగాణ పాలనలో ఎలాంటి మార్పు లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు,కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.రాబోయే శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను మేధావులు గెలిపించి సత్తా చాటాల న్నారు.ఎన్నికల తరువాత ప్రజా సమస్యలపై ఉద్యమ బాటలో పయనిస్తామన్నారు. అనేక రాష్ట్రాల్లో మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధిలో దూసుకుపో తుందో చూస్తున్నారని చెప్పారు. కర్ణాటక, హిమాచల్ప్రదేశ్,తెలంగాణలో అవినీతి, అక్రమ ప్రభుత్వాల చేతకాని విధానాల వల్ల కనీసం జీతాలివ్వలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఇచ్చిన 6 గ్యారెంటీలు,సబ్ గ్యారెంటీల మాట దేవు డెరుగు,కనీస హామీలను కూడా అమలు చేయలేని పరిస్థితుల్లో 14 నెలలుగా తెలంగాణలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణను అప్పులకుప్పగా మార్చాయని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మండిపడ్డారు.

**దశ,దిశను సూచించే ఎన్నికలు**

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర దశ దిశను సూచించే ఎన్నికలని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ లో శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులతో జరిగిన మీట్ అండ్ గ్రీట్ లో పాల్గొని ప్రసంగిస్తూ బీఆర్ ఎస్, కాంగ్రెస్ విధానాలను తూలనాడారు. మేధావులు, ఉపాధ్యాయులు,నిరుద్యోగులు,రైతులు,రైతు కూలీలు మహిళలు,ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో చతికిలపడిందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి రూ.4వేలు,మహిళలకు రూ.2500, పెన్షన్, ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు, రైతులు,రైతు కూలీలకు ఆదుకుంటామన్న హామీలన్నీ నీటిమూటలుగానే మిగిలాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీలిచ్చి ఇప్పుడు వారిని కనీసం కలవడం కూడా లేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చినవి, చేసినవన్నీ మోసపూరిత హామీలేనని,ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇంకేం లేవన్నది తేలిపోయిందని కేంద్రమంత్రి విమర్శించారు.

**దివాళా తీసిన ఆర్థిక పరిస్థితి**

తెలంగాణలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసిందని, ఉద్యోగులకు జీతాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, 5 డీఏలపై మాట్లాడే పరిస్థితి లేదన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ ఎస్ అప్పుల కుప్పగా మార్చిందని అదే దిశలో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మోసపూరిత హామీలు,అహంకారపూరిత చర్యలు,అధికార దుర్విని యోగం తప్ప ఇరు ప్రభుత్వాల పాలనలో మార్పు ఏమీ లేదన్నారు.మార్పు వచ్చిందంటే కేవలం కేసీఆర్, రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీ కుటుంబాల్లోనే వచ్చిందని విమర్శించారు.రాష్ట్రాన్ని గాడిన పెట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

**ప్రజాతీర్పు బీజేపీ వైపే..**

ఈ శాసనమండలి ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ వైఫల్యానికి వ్యతిరేకంగా రానుందని బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఈ మార్పులో విద్యావంతులు, ఉపాధ్యాయులు,మేధావులు కీలక పాత్ర పోషించి మోదీ ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకోవాలని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయంతో తమ పార్టీకి మరింత మద్దతు లభిస్తుందని దీంతో మరింత బలపడి ప్రభుత్వాల మెడలు వంచే ఉద్యమబాటలో పయని స్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరి అంజిరెడ్డి,అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పట్టభద్రుల ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ ఎమ్ ఎల్ ఎన్ రెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ యాదవ్, మధు,రమేష్,మహిళ అధ్యక్షురాలు బెండవీన నల్లాల విజయ్ తో పాటు జిల్లాల నలుమూల నుండి అన్ని మండలాల సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపిద్దాం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి**

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ అభ్యర్థిని గెలిపే లక్ష్యంగా బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు ఆల్ఫోర్స్ డాక్టర్ వుట్కూరి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలో మరియు వివిధ గ్రామాలలో పట్టభద్రుల ఓటర్ల దగ్గరకి వెళ్లి ప్రచార కార్యక్రమం చేసినారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వుట్కూరి నరేందర్ రెడ్డి విజయం కోసం ఎల్కతుర్తి మండల పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు. పట్టభద్రుల ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు క్రమ సంఖ్య 2వ నెంబర్ పై నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. పట్టభద్రులు దుష్ప్రచారాలతో కొంతమంది ఓట్ల కోసం వస్తారు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియా వారియర్స్ ఆక్టివ్ గా ఉండాలని పిలుపునిచ్చారు. అపార విద్యావేత్తగా, జ్ఞానిగా పేరుపొందిన విద్యా సంస్థలను నడిపిస్తున్న వుట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు వారితో పాటు ఎల్కతుర్తి మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (భక్కి)స్పష్టం చేశారు వివిధ గ్రామా శాఖ అధ్యక్షులకు ఓటర్ లిస్ట్ పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సుకిన సంతాజి,ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, రవీందర్, రమేష్, తిరుపతి, నరేందర్, శ్రవణ్, రమేష్, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ బాబు, తిరుపతి, పాక రమేష్,రాజయ్య, జగన్ అంబాల, యూత్ కాంగ్రెస్ నాయకులు, అంబాల రాజు, వినయ్, ప్రదీప్, వెంకట్, నితిన్,అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ఆదర్శంగా జమీల్ హైమద్

**28వ సారి రక్తదానం చేయడం**

**అభినందనీయం**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా**

**సమన్వయకర్త డాక్టర్ బాలు..**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న శిల్ప (24) కి బి పాజిటివ్ రక్తం అవసరం కావాలని వారి కుటుంబ సభ్యులు సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని కామారెడ్డి రక్తదాతన సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ 28 వ సారి ప్రభుత్వ వైద్యశాల లోని రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు సంఘాల ముసుగులో పాఠశాలలకు వెళ్లకుండా,రియల్ ఎస్టేట్ వ్యాపారాలు,ప్రైవేటు కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ సమాజంలో చెడ్డ పేరు తీసుకువస్తుంటే,జమీల్ హైమద్ మాత్రం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉండి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడమే కాకుండా,తలసేమియా చిన్నారులకు మెగా రక్తదాన శిబిరాలను విజయవంతం చేస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకొని ఉపాధ్యాయ లోకానికే ఆదర్శంగా నిలిచాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సాదిక్ అలీ,సంతోష్,టెక్నీషియన్ అమర్ లు పాల్గొనడం జరిగింది.

# మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలపై కక్ష్య సాధిం పు చర్యలు మానుకోవాలి జిల్లాలో జరుగుతున్న అన్ని రకాల చర్యలపై ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించాలి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తూ భయ బ్రాం తులకు గురి చేస్తే ప్రజల వెంటే ఉంటాం మంచి పనులు చేస్తే మా వంతు సహకారం అందిస్తాం అంతేగానీ ఇష్టం వచ్చినట్లు చేస్తే ఊరుకునేది లేదు ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన ఎల్లప్పుడూ కొట్లడుతాం జిల్లా కలెక్టర్ తో పాటు మిగతా అధికారులందరూ ఎవరి కనుసన్నల్లో పని చేస్తున్నారో జిల్లా ప్రజలు గమనించాలి కలెక్టర్ అనాలోచిత నిర్ణయం వల్ల 1లక్ష మంది పాడి రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారు మిల్క్ చిల్లింగ్ సెంటర్ మూసివేయడం వల్ల రూ.10లక్షల నష్టం వాటిల్లింది పాడి రైతులకు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి పాడి పరిశ్రమ మిల్క్ కూలింగ్ సెంటర్ అనేది సహకార సంఘం అనేది ఏ ఒక్కరి ఆస్తి కాదు అందరి వుమ్మడి ఆస్తి అని గుర్తుంచుకోవాలి జిల్లాల్లో ఎవరి ఆదేశాల మేరకు పాలన కొనసాగుతుంది అసలు ప్రజాస్వామ్య వ్యవస్థ వుందా అని అడుగుతున్నాం ఇప్పటివరకు వేములవాడతో జిల్లా వ్యాప్తంగా జరిగిన ఆసుపత్రి మూసివేత టీ స్టాల్ మూసివేత పాలకేంద్రం మూసివేత ఆర్ఎంపీ క్లినిక్ పై దాడులు కక్ష్య పూరితంగా జరిగినట్లు స్పష్టమవుతుంది ఇప్పటికైనా ప్రజాప్రతి నిధులు జిల్లా ప్రజలకు చక్కటి పాలన అందించాలని కోరుతున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులపై ఇప్పటి వరకు ఓపిక పట్టాం ఇకపై జిల్లా ప్రజలకు మెరుగైన పాలన అందించాలి లేదంటే రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి కొట్లడుతాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు రామతీర్థపు రాజు మల్యాల దేవయ్య గంగరాజం నిమ్మశెట్టి విజయ్ కొండ కనుకయ్య వెంగళ శ్రీకాంత్ సిరిగిరి చందు ముద్రకొల వెంకటేశం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజీపూర్ మరియు మల్కపూర్ గ్రామాలలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో గ్రాడ్యుయేట్స్ (సంతోష్ , అరుణ్ గౌడ్, దత్తు, నరేష్ మరియు షేఫియొద్దీన్) పలువురు ఓటర్ల గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (అల్ఫోర్స్) వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.ఆయనతోపాటు మాజీ జెడ్పీటిసి సామెల్, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, అల్మాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దత్తు, బిక్కనూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోనె శ్రీకాంత్, వెల్లుట్ల సంతోష్ కుమార్ తదితరలున్నారు.


# వర్క్ వీసా పై ఖతర్కి పంపిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తి రిమాండ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ పట్టణ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి కి చెందినటువంటి పొన్నాల కనుకయ్య మరియు మొగిలి రామస్వామి అను వ్యక్తులను ఖతార్ దేశానికి వర్క్ వీసా మీద పంపిస్తానని హుమాయున్ నగర్ హైదరాబాద్కి చెందిన షేక్ షాజహాన్ బేగం షేక్ ఫాతిమా అనునామె మాయ మాటలు చెప్పి వారిని నమ్మించి ఒక్కొక్కరివద్ద వద్ద రూ. 1,15,000/- రూపాయలు తీసుకుని వారిని వర్క్ వీసా పై పంపించకుండా మరియు వారి డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా మోసం చేసి%శీ%ది ఈమె ఇలాగే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కరీంనగర్ జిల్లాకు చెందిన వారిని మరి కొంతమందిని కూడా ఇలాగే మోసం చేసిందని తెలిసింది బాధితుల నుండి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది ఇంకా ఎవరైనా ఈమె ద్వారా మోస పోయినటు వంటి బాధితులు ఉంటే వేములవాడ టౌన్ పోలీస్ వారిని సంప్రదించగలరని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి వీరప్రసాద్ తెలిపారు.

# హెూం గార్డ్ రమేష్కి అండగా నిలిచిన జిల్లా పోలీసులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వైద్య ఖర్చుల నిమిత్తం 1,00,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేషి బాసటగా నిలిచిన పోలీస్ అధికారులు, సిబ్బంది.

ఆర్ఐ లు మధుకర్ యాదగిరి సిబ్బంది ప్రకాష్ తో కలసి పెరలసిస్ తో బాధపడుతున్న హెూం గార్డ్ రమేష్ ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం తోటి అధికారులు సిబ్బంది స్వచ్ఛందంగా 1,00,000/- రూపాయలు జమచేసి రమేష్ కి అందించడం జరిగింది ఆపదలో ఉన్న సిబ్బందికి తోటి పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించారు.

# మియాపూర్ లో బిల్డర్లు చేస్తున్న విధ్వంసం ఎయిర్ క్వాలిటీ 342గా నమోదు

**కూకట్ పల్లి ఫిబ్రవరి 21 నీలగిరి వార్త**

హైదరాబాదులోని మియాపూర్ లో ఎయిర్ క్వాలిటీ 342 గా నమోదయింది. మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ వీధిలో ఇద్దరు బిల్డర్లు చేస్తున్న విధ్వంసమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తుంది. అందులో ఒకటి సియా బిల్డర్స్ మరొక సంస్థ ప్రైమార్క్ బిల్డర్ల నిర్లక్ష్యం కారణంగా ఇక్కడ చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటు పిసిబి అధికారులు ఇటు జిహెచ్ఎంసి అధికారులు సమస్యను పెద్దగా పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ రోడ్ లో సియా బిల్డర్స్ ప్రైమర్క్ కన్స్ట్రక్షన్లు గత కొంతకాలంగా అపార్ట్మెంట్లను నిర్మిస్తున్నారు. ఆరంభం నుంచి ఈ రెండు సంస్థలు కనీస ప్రమాణాలు పాటించడం లేదు ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో బాంబుల మోత మోగిస్తూ స్థానికులనుంచి తీవ్ర అభ్యంతరాలు వచ్చిన రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పుడేమో నిర్మాణ సమయంలో కనీస ప్రమాణాన్ని పాటించడం లేదు కదా అపార్ట్ మెంట్ కట్టేటప్పుడు పక్క అపార్ట్ మెంట్ కు మీద దుమ్ము ధూళి పడకుండా చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో పెద్దలు పిల్లలు మహిళలకు శ్వాస కోశ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ రెండు సంస్థలు వెదజల్లే కాలుష్య తీవ్రతరం చూస్తే ఎవరైనా ఆశ్చర్య పోవాల్సిందే గాలి ప్రమాణాలు ఇక్కడ 342 గా నమోదయింది. అధికారులను ఎలా మెప్పిస్తున్నారో అర్థం కావడం లేదు అంటున్నారు స్థానికులు జిహెచ్ఎంసి పిసిబి అధికారులు ఎవరూ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా లేనట్టు తెలుస్తుంది లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఏనాడు ఈ డెవలపర్స్ ని పిలిచి మాట్లాడిన దాఖలు లేవని కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదన్నారు ప్రజలు ప్రభుత్వ సిబ్బంది చూస్తున్నట్లు వదిలేయడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తున్నాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇదే కొనసాగితే మియాపూర్ ప్రాంతమంతా ఇదే దుస్థితి తలెత్తే ప్రమాదం ఉంది ఇప్పటికే ట్రాఫిక్ జాములతో నిత్యం నరకం అనుభవిస్తున్న జనం ఇక్కడి గాలి కాలుష్యం కారణంగా దిక్కుతోచలేని స్థితిలో జీవనం కొనసాగిస్తున్నారు పిసిబి అధికారులు చందానగర్ మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా మొద్దు నిద్ర నుంచి లేచి తమ సమస్యలనుంచి కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఇదెక్కడి న్యాయం, స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా కార్మికులపై మరో పిడుగు-ప్రభుత్వం స్పందించాలి

**ఎత్తరి గోపి**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఇదెక్కడి న్యాయం తెలంగాణ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ పై ఆర్ టి ఐ రోడ్డు టాక్స్ పిడుగు వేసి వేదింపులకు గురి చేస్తున్న వైనం ఇది. జీహెచ్ఎంసీ జంటనగరాల ప్రాంతంలో రోజు చెత్త సేకరణ చేసే కార్మికులు ఒక వైపు అధికారుల వేధింపులు,మరో వైపు లంచగొండి అధికారులకు వేదింపులకు గురవుతున్న తరుణంలో వారిపై ఆర్.టి.ఐ అధికారులు రోడ్డు టాక్స్ చెల్లించాలని నోటీసులు ఇవ్వడంతో దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇది వాస్తవం.2016 అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ చెత్త సేకరణ నిమిత్తం 4500 స్వచ్ఛ అటో టిప్పర్స్ ప్రవేశ పెట్టి ఇంటింటికీ కార్మికులు చెత్త సేకరణ చేయడం డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుంది. చెత్త సేకరణ చేసే కార్మికులు ఇంటింటికీ యాభై రుపాయలు వసూలు చేసుకుని జీవనం సాగిస్తున్నారు.

ఈ ఆటో టిప్పర్ డ్రైవర్స్ వారే ఆటో బాగోగులు చూసుకుని దాని మేంటనన్ చేసుకుని పది వేలకు పైగా స్వంత ఖర్చులతో కాలం గడుపుతున్నారు.ఇదిలాఉండగా ఈ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ అధికారులు,అనధికారులు కక్కుర్తి పడి వేదింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ స్టేట్ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఆరోపనలు చేస్తూనే ఉన్నారు.అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న జీహెచ్ఎంసీ



నగర పాలక సంస్థకు చెందిన స్వచ్ఛ అటో టిప్పర్స్ పై తాజాగా ఆర్.టి.ఐ అధికారులు రోడ్డు పై తిరుగుతున్న ఈ ఆటోలకు టాక్స్ చెల్లించాలని నోటీసులు జారీ చేస్తున్నారు. ఒక్కొక్క ఆటోకు నలభై వేల నుంచి యాభై వేలు చెల్లించాలని నోటీసులు ఇచ్చారని మా జెవల్ టివీ 7 ప్రతినిధి అందించిన వివరాల ప్రకారం పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎనిమిది సంవత్సరాల నుంచి లేనిది ఇప్పుడు రోడ్డు టాక్స్ చెల్లించాలని వేధింపులు గురి చేయడం ఏమిటని భయాందోళనలకు గురయ్యారని తెలంగాణ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ చైర్మన్ ఎత్తరి గోపి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈ స్వచ్ఛ అటోల రోడ్డు టాక్స్ ప్రభుత్వం మాత్రమే చెల్లించాలని చైర్మన్ గోపి శుక్రవారం నాడు జీహెచ్ఎంసీ ఉన్నతధికారులకు విజ్ఞప్తి చేశారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఈ విషయంలో స్పందించి చెత్త సేకరణ కార్మికులకు న్యాయం చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.ఎత్తిరి గోపి తో పాటు ప్రైవేటు డ్రైవర్స్ చైర్మన్ చెవిటి వెంకన్న, జేఏసీ కోశాధికారి వెంకటేశ్వర రావు, నిజాంపేట్ స్వచ్ఛ అటో అధ్యక్షుడు డబ్బుల మల్లికార్జున,అంజి,సూరి, ఎల్బీనగర్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ తదితర నేతలు కూడా ఉన్నారు.

# ఘనంగా అంకిత సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్ జన్మదిన శుభాకాంక్షలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

అంకిత స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ జన్మదిన వేడుకలకు హాజరై కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైదారాబాద్ , రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్లు రాకేష్, బ్రహ్మం, ప్రవీణ్, సంస్థ ప్రతినిధులు విద్యాసాగర్, మోబినా, జ్యోతిక, ప్రశాంత్ , వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా సిపిఐ 3వ మహాసభ

**జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సాంబశివరావు**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడలో రాజన్న సిరిసిల్ల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా 3 వ మహాసభ మహాలక్ష్మీ వీధిలోని గుమ్మి పుల్లయ్య భవన్ లో నిర్వహించడ మైనది ఈ సభకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ.వెంకట్ రెడ్డి సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సాంబశివరావు రాష్ట్ర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బాలరాజు బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ కుమార్ జిల్లా ఇంచార్జి ఏఐటీయూసీ టేకుమల్ల సమ్మయ్య రాంబాబు పిట్టల.సమ్మయ్య జిల్లా సీపీఐ కార్యదర్శి కామ్రేడ్ గుంటి.వేణు గారు హాజరైనారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు థంబ్ సిస్టం రద్దు చేయాలని నూతన లేబర్ కార్డులు ఇవ్వాలని పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని సహజ మరణం 5 లక్షలు ఆక్సిడెంట్ 10 లక్షలు 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5 వేల పెన్షన్ డెలివరీ 50 వేలు మ్యారేజ్ 1 లక్ష దిఅర్హులైన కార్మికులకు డబల్ బెడ్ రూంలు అడ్డాల వద్ద విశ్రాంతి గదులు మౌలిక వసతులు కల్పించి హెల్త్ కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పాత లేబర్ కార్డులను రెన్యూవల్ చేయాలని రేషన్ కార్డునే ఫ్యామిలీ మెంబర్ కార్డుగా గుర్తించాలని కార్మికుల నామినికి బెనిఫిట్స్ అందించాలని దహన సంస్కారం ఖర్చు 20 వేలు ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గాజుల.పోశెట్టి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ.వేణు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**నూతన గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని,తనపై నమ్మకంతో స్టాండింగ్ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి , మంత్రివర్యులు .పొన్నం ప్రభాకర్ ,.దుద్దిల శ్రీధర్ బాబు ,నగర మేయర్ .గద్వాల్ విజయ లక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో, మంత్రివర్యులు నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో ముందుకు సాగుతామని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,తమ దృష్టికి వచ్చిన ప్రతి మౌళికవసతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కాలనీ,బస్తీల అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చూస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్.

# తాడువాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపనచేసిన మండల అధికారులు



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఫిబ్రవరి 21**

మునగాల:మండలపరిధిలోని తాడువాయి గ్రామంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం,ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపనచేసి ముగ్గులు పోయడంజరిగింది.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ హౌసింగ్ అధికారి మూర్తి, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్,ఎంపిఓ దార శ్రీనివాస్, గ్రామపంచాయతీ ప్రత్యేకఅధికారి వసంత, కార్యదర్శి రామానాయక్, మాజీ వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, జిల్లాకాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి మాతంగి బసవయ్య,గ్రామశాఖఅధ్యక్షుడు వట్యావుల సైదులు, సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు,కొండమీది గుర్వయ్య,సోమపంగు గోపి,కొల్లిశెట్టి నాగరాజు,భూక్యా బిక్షం,సూతరి మేస్త్రిలు కోల ఆంజనేయులు, ఉప్పరి గురవయ్య, సిర్ర నాగయ్య, సిర్రా వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో నిరంతర పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్, వార్డు నెం 12, రామారెడ్డి బై పాస్ ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించి మున్సిపల్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి చెత్త సేకరణ ప్రతీరోజూ నిర్వహిస్తే వీధుల్లో గృహిణులు చెత్త వేయరని, ప్రతీరోజూ ప్రతీ ఇంటి నుండి తడి పొడి చెత్తను మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సేకరించాలని అన్నారు. రోడ్లపై వేయకుండా చెత్త బుట్టలో వేసే విధంగా అవగాహన కల్పించాలని, ప్రచారం నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ ఆధీనంలోని ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఆయా వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇంటింటి నుండి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని, సేగ్రిగేషన్ చేయాలని తెలిపారు. దుకాణ సముదాయల్లోని చెత్తను ప్రతీరోజూ సేకరించాలని, రోడ్డు పై చెత్త వేసే వారికి మొదట అవగాహన కల్పించాలని, ఆ తదుపరి కూడా చెత్తను రోడ్లపై వేస్తే మున్సిపల్ యాక్ట్ ప్రకారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న నాలీల్లోని చెత్తను తొలగించాలని తెలిపారు. దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలని, నాలీల్లో చెత్త వేయకుండా ప్రజలకు తెలియపరచాలని అన్నారు. మున్సిపల్ టాక్స్ వసూలు చేయాలనీ, ఏరియర్స్‌తో సహా వసూలు చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈ ఈ వేణుగోపాల్, ఏఈఈ శంకర్, శానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు ఉన్నారు.

# విమలక్కని శాలువాతో సన్మానించిన ఈదునూరి హరిప్రసాద్



**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :**

ఫిబ్రవరి 21:- రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా గొంతుక విమలక్క ని ఘనంగా శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్.ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ విమలక్క తన ఆటపాటలతో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న బడుగు బలహీన అట్టడుగు వర్గాల ప్రజలను జాగృతం చేసి స్వేచ్ఛా స్వాతంత్రాల కోసం ఉద్యమించేలా చేసిన కళాకారిని అని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విమలక్క ఆటపాట ప్రజలను మేల్కొలిపిన విధానం చిరస్మరణీయమని విమలక్క యావత్ తెలంగాణ ప్రజలకు ఆడబిడ్డ అని ప్రతి ఇంటికి ఇంటి బిడ్డ అని తను ఏనాడు తన కోసం తాను కాకుండా నిరంతరం ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసిన వీర వనిత అని మొదటిసారి రామగుండం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన విమలక్కకు స్వాగతం పలికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు తెలంగాణ ఆడబిడ్డ విమలక్కను శాలువాతో సన్మానించుకున్నామన్నారు.

# నేడే కరీంనగర్‌లో పట్టభద్రుల సింహగర్జన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

మెదక్, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం బీఎస్పీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ఆదివారం కరీంనగర్ లో పట్టభద్రుల సింహగర్జన సభను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాస్, అజయ్‌లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించిన 53 ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరౌతారని వారు తెలియజేశారు. సాయంత్రం 4 గంటలకు.. కరీంనగర్ లోని గీతా భవన్ దగ్గర ఉన్న సర్కస్ గ్రౌండ్‌లో ఈ సభ జరుగుతుందని నాలుగు ఉమ్మడి జిల్లాల నుంచి వేలాదిగా పట్టభద్రులు తరలివచ్చి ప్రసన్న హరికృష్ణకు సంఘీభావం తెలియజేయాలని వారు కోరారు.తను నిస్వార్ధంగా పట్టభద్రుల న్యాయ పరమైన విధానాల కొరకై, వారి సమస్యల పరిష్కారం కొరకై పోరాడానికై తన ఉద్యోగ జీవితంలో మిగిలి ఉన్న తన 19 సంవత్సరాల సర్వీసుని కూడా తృణపాయంగా వదిలిపెట్టుకొని ప్రసన్న హరికృష్ణ ప్రతి ఒక్క పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ప్రత్యర్థుల గుండెల్లో సింహం గా సింహ గర్జన చేస్తూ నేడు జరగనున్న సమావేశానికి అన్ని జిల్లాల నుండి పట్టబద్రులు సంఘీభావం తెలపి సభను విజయవంతం చేయడానికి తరలివస్తున్నారు.






# కోడిముంజ గ్రామంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునికి సన్మానం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎన్నికైన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కి వేములవాడ అర్బన్ కోడిముంజ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మరియు గ్రామ బిజెపి అధ్యక్షులు కార్యకర్తల మధ్యన ప్రత్యేక సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గోపి మాట్లాడుతూ మీ గ్రామంలో బిజెపి తరఫున నా వంతు ఎటువంటి సహకారం ఉంటుందని నా తరఫున మీ మీకు ఎలాంటి సమస్య అయినా నీవు మీ ముందు ఉంటానని హామీ ఇచ్చారు ఉంటానని ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్, కోడిముంజ బిజెపి సీనియర్ నాయకులు రేగుల పరుశరాములు ముదిరాజ్ ఎడ్ల హరీష్ ముదం శ్రీనివాస్ శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్

**పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజక వర్గాల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 54 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సి.ఈ. ఓ. ఆదేశించిన మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి వివిధ యాజమాన్యాల మద్దతు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున నిరుద్యోగ యువకులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలి షబ్బీర్ ని కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతు తెలిపి ఆయన విజయం కోసం స్వచ్ఛందంగా పనిచేస్తామన్నారు. కామారెడ్డి పట్టణానికి చెందిన పలు విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతు తెలిపి అయన విజయం కోసం స్వచ్ఛందంగా పనిచేస్తామన్నారు.

# ప్రారంభమైన శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు



దేవరకొండ నీలగిరి వార్త

పడమటిపల్లిలో శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం వేద బ్రాహ్మణులచే పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవు పూజతో మొదలై గణపతి పుణ్యా వచనము నిర్వహించగా వేద పండితులు భక్తులచే అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన భక్తులు మధ్యాహ్నం అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఫౌండర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ ఉత్సవాలను విజయవంతం

### రమావత్ పాండు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను ఆదివారం నిర్వహించినట్లు బంజారా సంఘం నాయకుడు రామావత్ పాండు నాయక్ తెలిపారు. ఎనుకబడ్డ గిరిజన మారుమూల ప్రాంతం చందంపేట మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ హొదాలలో ఉన్న అధికారులు ఆదివారం దేవరకొండ పట్టణంలో బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించాలని బంజారా సేవా సంఘం చందంపేట మండల అధ్యక్షులు రమావత్ పాండు నాయక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా దేవరకొండ బంజారా భవన్ బోగ్ బండారో కార్యక్రమం నిర్వహించబడును. అనగా ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు దేవరకొండ బంజారా భవన్ దగ్గర జరుపబడును, ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు,ఎంపీడీఓ .ఎమ్మార్వో. సీఐ .ఎస్సై. ,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు ఉపాధ్యాయులు, బంజారా సంఘం నాయకులు, వివిధ బంజారా సంఘాలు నాయకులు, పాల్గొన్ననున్నారు కావున మీరు సహకాలంలో వచ్చి భోగి బండారు కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా మనవి, జై సేవాలాల్ మహారాజ్, జై మేరా మయాడి ఆశీస్సులు తీసుకోవాలని అని ఆయన అన్నారు.

# మాతంగి ధర్మరాజు కుటుంబానికి బియ్యం నిత్యవసర వస్తువులు అందజేత

### ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ వార్డ్ కౌన్సిలర్ చిత్రం శ్రీవాణి ప్రదీప్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన మాతంగి ధర్మరాజు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకున్న వార్డు మాజీ కౌన్సిలర్ చిత్రం శ్రీవాణి ప్రదీప్ శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అనారోగ్య సమస్యల నుండి మాతంగి ధర్మరాజు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఏ అవసరం ఉన్న ఎలాంటి పరిస్థితుల్లోనైనా తాను తమ కోసం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో అంకూరి శేఖర్ , కామోజువిజయ్, అంకురి దుర్గయ్య, అంకూరి రవి, తదితరులు ఉన్నారు.

# పాలకవీడు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పోతురాజు జ్యోతి



నీలగిరి వార్త పాలకీడు

భారీ నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల ఆశీస్సులతో వరుసగా రెండు సార్లు పాలకవీడు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన పోతురాజు జ్యోతిని కాంగ్రెస్ పార్టీ మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు.మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రెండో సారి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నిక కావడం పట్ల పాలకవీడు మండల వ్యాప్తంగా మహిళలు,పార్టీ శ్రేణులతో పాటు అనుబంధ సంఘాలు,ఆప్తులు,హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల మహిళా అధ్యక్షురాలు పోతురాజు జ్యోతి మాట్లాడుతూ రెండు సార్లు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తనను నియమించినందుకు మహిళలను ప్రోత్సహించి,గౌరవించిన ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దే అని కొనియాడారు.తన నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు,మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్,జిల్లా నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్ మండల మహిళా నాయకులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

# పెద్దగట్టు జాతర ప్రశాంతంగా ముగిసింది

### జాతరలో విధులు నిర్వహించిన సిబ్బందికి అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

దురాజుపల్లి పెద్దగట్టు శ్రీ.లింగమంతుల స్వామివారి జాతర ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని, ఎలాంటి అవాంచనీయ సంఘటలు, నేరాలు, ప్రమాదాలు జరగకుండా కృషి చేశామని అన్నారు. జాతరలో జిల్లా పోలీసు సిబ్బంది ముందస్తు ప్రణాళికతో పని చేశారని అభినందించారు. సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్థానిక ఎస్ ఐ మహేశ్వర్ ప్రణాళిక ప్రకారం పని చేశారని అన్నారు. జిల్లా పోలీసు శాఖకు, జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, ప్రజలకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి అతి పెద్ద జాతరకు పోలీసు బందోబస్తు చాల ముఖ్యమని ఎస్పి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మకమైన జాతర నందు ప్రభుత్వం, పోలీసు ఉన్నతాదికారుల సూచనల ప్రకారం 2000 మంది పోలీసు సిబ్బందిచే మూడు విడతలుగా 24 గంటలు, ఐదు రోజుల పాటు బారి బందోబస్తు నిర్వహించామని అన్నారు. పోలీసు శాఖ ముందస్తు, ప్రత్యేక ప్రణాళికతో జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, నేరాలు, ప్రమాదాలు జరగలేదని ఎస్పీ తెలిపారు. మఫ్టీ టీమ్స్, క్రైమ్ టీమ్స్, టెక్నికల్ టీమ్స్, కమ్యూనికేషన్ విభాగం, షి-టీమ్స్, స్పెషల్ పార్టిలు, డాగ్ స్కాడ్స్, బాంబ్ స్క్వాడ్స్ ప్రోటోకాల్ ప్రకారం ఈ బందోబస్త్ నందు విధులు నిర్వర్తించినారని, జాతర ప్రదేశంలో పోలీస్ కంట్రోల్ రూమ్ తో పాటు పోలీసు హెల్ప్ లైన్ సెంటర్స్ ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందించాం అన్నారు.

జాతర ముగిసినందున జాతీయ రహదారి 65 పై వాహనాలు యదావిదిగా వెళ్తాయి, మళ్ళింపులు అన్ని పునరుద్ధరించడం జరిగినదని అన్నారు. వాహనదారులు వేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్ళాలని కోరారు.

# బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వంగూరి రమేష్ నియామకం

మద్దిరాల నీలగిరి వార్త ఫిబ్రవరి 22

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన వంగూరి రమేష్ కు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించారు వంగూరి రమేష్ గతంలో సూర్యాపేట 12వ వార్డు బిజెపి ప్రెసిడెంట్ గా టౌన్ ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్ గా జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మూడుసార్లు రాష్ట్రంలో ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా రాష్ట్ర అధికార ప్రతినిధిగా పార్టీకి ఎన్నో సేవలు చేసిన వంగూరి రమేష్ ను రాష్ట్ర బిజెపి పార్టీ గుర్తించి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించడం జరిగినది ఈ సందర్భంగా వంగూరి రమేష్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ప్రకటించిన సెంట్రల్ బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి మరియు తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాను తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నందుకు తగిన బుద్ధి చెప్పే విధంగా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ పోరాటం చేస్తానని ఆయన



అన్నారు తుంగతుర్తి నియోజకవర్గంలో నాకు సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య వరుణ్ బొబ్బా భాగ్యరెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి కాప రవి అభి సాయిబాబా వెంకన్న చలమల్ల నరసింహ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామాల్లోని నీటి ఎద్దడిని ఏర్పడకుండా తగు చర్యలు తీసుకోవాలి

### తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు

### మండల అధికారులతో సమీక్ష సమావేశం

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:



మునగాల:మండల పరిధిలోని,గ్రామాల్లోనిసమస్యలను ప్రణాళిక బద్దంగా పరిష్కరించేందుకు సంబంధిత మండల అధికారులు కృషీ చేయాలని తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు,అన్నారు శుక్రవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు, మండలంలోని అన్ని గ్రామాల్లో ముందస్తుగా త్రాగునీటి సమస్యను గుర్తించి ప్రణాళిక ప్రకారం సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా ఎస్సారెస్పీ, ఎన్ఎస్పి కాలువల ద్వారా రభి పంటలకు చివరి భూముల వరకు నీటిని అందించేందుకు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ నిర్వహించాలని విద్యుత్తు సరఫరాలో లోవోల్టేజ్ సమస్య ఉంటే దానిని గుర్తించి తగిన చర్యలు తీసుకునేందుకు విద్యుత్ అధికారులు సిద్దంగా ఉండాలని తెలిపారు, లోవోల్టేజ్ ఉన్నచోట మరో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు రేషన్ కార్డుల కోసం దరఖాస్తుచేసుకున్న దరఖాస్తుదారుల తనిఖీ పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వం అడిగిన వెంటనే సబ్మిట్ చేయడానికి అధికారులు సంసిద్ధంగాఉండాలని తెలిపారు,మిషన్ భగీరథ శుద్ధ జలాల సరఫరాలో ఎక్కడ అంతరాయం లేకుండాచూడాలని సంబంధిత ఇంట్రా, గ్రిడ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని కోరారు, ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఇరిగేషన్ డి.ఈ. ఆనంద్, ఏ.ఈ. రుత్విక్, ఎస్సై బి ప్రవీణ్ కుమార్, ఎం.పీ.ఓ దారా శ్రీనివాస్, ఏపీవో. ఏ.ఈ.ఓ. తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ చిల్డ్రన్ స్కూల్లో ఘనంగా మాతృభాషా దినోత్సవం వేడుకలు

### కమ్మనైన అమ్మ భాష మాతృభాష ... గౌరవ సలహాదారులు, పి పుష్పలత

### ఇంగ్లీషు భాష మోజులో పడి మాతృభాషను మరవద్దు ... తెలుగు అధ్యాపకులు శ్రీమతి ఝాన్సీ , శ్రీమతి మహేశ్వరి

పాల్వంచ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శుక్రవారం నాడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల సలహాదారులు శ్రీమతి పి. పుష్పలత మాట్లాడుతూ కమ్మనైన అమ్మ భాషే మాతృ భాష అని, అమ్మ భాషలోని మాధుర్యాన్ని మరి ఏ ఇతర భాషలలో పొందలేమని,కనుక అమ్మను అమ్మ భాషను అందరూ కాపాడుకోవాలని తెలియజేసినారు. అనంతరం తెలుగు అధ్యాపకులు శ్రీమతి ఝాన్సీ, శ్రీమతి మహేశ్వరి మాట్లాడుతూ భూమిపై ఉన్న సమస్త జీవరాసులలో ఒక్క మానవుడు మాత్రమే తన హవ భావాలను మాటల రూపంలో వ్యక్తీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇతర భాషలను నేర్చుకోవడం తప్పుకాదని వాటి ప్రభావం మాతృభాష పై పడకుండా చూసు కోవటం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తెలుగు అధ్యాపకులను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జి భాస్కరరావు ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకులు రమాదేవి,స్వరూప రాణి,గీత, ప్రశాంతి, స్వాతి, శ్వేత, లక్ష్మి, సుల్తానా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలోని గ్రామాలు వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



జిల్లాలోని గ్రామాలు వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయ ఛాంబర్ లో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే వేసవి కాలం ను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామాల్లోని నీటి వనరులను మరమ్మత్తులు చేసి వాడుకలోకి తీసుకురావాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ఆయా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను శుభ్రమైన స్థితిలో సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు సత్వరమే గుర్తించి గ్రామ పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు అరికట్టాలని ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ మండలంలో లేకేజీలను ఆర్కట్టడానికి తగిన సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలనీ తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా నీటి వృధాను అరికట్టాలని ప్రజలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు గ్రామ పంచాయతీ ఇతర వనరులను వినియోగించుకోవాలని తెలిపారు. మండల అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు సమన్వయంతో పనిచేస్తూ వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరాలో సమస్యలు తలెత్తినపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 4007 కు తెలియజేయాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ నిజామాబాద్ సర్కిల్ ఎస్ఈ కే.రాజేంద్ర కుమార్, బాన్సువాడ ఆర్మూర్ మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ లు స్వప్న, నరేష్, మిషన్ భగీరథ కామారెడ్డి ఇంట్రా ఈఈ డి.రమేష్ లు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

### మాతృభాష పరిరక్షణ కోసం కృషి చేయాలి

### ఎంఈఓ ఇంజమూరి కాటయ్య



నీలగిరి వార్త పాలకీడు

ప్రతి ఒక్కరూ మాతృభాష పరిరక్షణ కోసం కృషి చేయాలని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జడ్పీహెచ్ఎస్ పాలకవీడు పాఠశాల లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా మాతృభాష పరిరక్షణ కోసం కృషి చేస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు మరియు వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సైదులు, నాగేశ్వరరావు, సుభాషిని, రెహమా, నరేష్, నాగరాజు, నర్సోజి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



మద్దిరాల నీలగిరి వార్త ఫిబ్రవరి 22

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మండల కేంద్రం మద్దిరాలలో శుక్రవారం మధు గార్డెన్స్ లో మద్దిరాల గ్రామానికి చెందిన భూతం లింగయ్య లింగమ్మల ప్రధమ పుత్రుడు మహేష్ కు జక్కుల వెంకన్న కేతమ్మ ల ఏకైక పుత్రిక మానస గ్రామం పడమటిగూడెం మండలం నరసింహుల పేట జిల్లా మహబూబాబాద్ జరిగిన వివాహానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సామ అభిషేక్ రెడ్డి జన్నారెడ్డి వివేక్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# సంకినేనిని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా బిజెపి నూతన అధ్యక్షురాలుగా ఇటీవల ఎన్నికైన చల్లా శ్రీలత రెడ్డి శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు ను కలిసారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా చల్లా శ్రీలత రెడ్డి కి సంకినేని వెంకటేశ్వర రావు అభినందనలు తెలిపారు. జిల్లాలో పార్టీ విస్తరణకు తనవంతు సహాయం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# "ప్రమాద బీమాపాలసీ ప్రతి కుటుంబానికి ధీమా"



మునగాల ప్రతినిధి (పాత కోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:తపాలాశాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఏడాదికి రూ 550 తో ప్రమాద బీమా చేయించుకుంటే ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబానికి రూ 10 లక్షల ఆర్థిక భరోసా అందుతున్నారు.18 నుంచి 65 ఏండ్ల లోపు వారు ఎవరైనా పాలసీ చేయించుకోవచ్చు.మరింత సమాచారం కొరకు దగ్గరలోని పోస్టాఫీస్‌లో సంప్రదించాలని కోరారు.పాలసీ తీసుకున్నవారికి ప్రమాద జరిగితే ఐ.పి.డి.కింద రూ ఒక లక్ష వరకు రీఎంబర్స్మెంట్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐపిపిబి మేనేజర్ మణికంఠ,ఎస్.పి.ఎం. దయాకర్, బి.పి.ఎం.హరిప్రసాద్, రామనర్సయ్య,బ్రహ్మచారి,నరేష్, అబెద, ముని, మోతీలాల్, సందీప్, సాయిరామ్,తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

పక్కా సమాచారం మేరకు కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం వేల్పుగొండ గ్రామ శివారులో లోట్టి వాగు సమీపంలో కొందరు వ్యక్తులు ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్సై అనిల్ సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించగా పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి 7150/- నాలుగు మొబైల్స్ ఐదు బైక్స్ నీ సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ప్రజలు పేకాట ఆడితే వారిపై కఠిన చర్యలు కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలు పేకాట స్తావరాలకు దూరంగా ఉండాలని అలాంటి ఆటలు మానుకోవాలని సూచించారు.

## గుండెపోటుతో పదో తరగతి విద్యార్థిని మృతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



విద్యార్థిని గుండెపోటుతో మరణించిన ఘటన కామారెడ్డి జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం సింగరాయిపల్లికి చెందిన విద్యార్థిని శ్రీనిధి(14) చదువు నిమిత్తం కామారెడ్డిలోని కల్కినగర్‌లో తన పెద్దనాన్న ఇంట్లో ఉంటూ ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది.గురువారం ఉదయం ఇంటి వద్ద భోజనం చేయకుండా టిఫిన్ బాక్స్‌తో ఆమె బయ ల్దేరింది. కాలినడకన వస్తూ పాఠశాలకు సమీపంలో ఒక్క సారిగా కుప్పకూలి పోయింది. పాఠశాల యాజ మాన్యం అక్కడికి చేరుకొని విద్యార్థినిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సీపీఆర్ చేసి రక్షించే ప్రయత్నం చేశారు. పరిస్థితిలో మార్పు లేకపోవడంతో మరో ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ సీపీఆర్ చేస్తూ వైద్య చికిత్స అందిస్తుండగానే ప్రాణాలు కోల్పోయిందని పాఠశాల యాజమాన్యం, ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

## రథాల రామారెడ్డి బైరవ స్వామి దర్శనం చేసుకున్న సినీ నటుడు శ్రీకాంత్

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని రథాల రామారెడ్డి గ్రామంలో కొంగుబంగారంగా వెలుగుతున్న కాలభైరవ స్వామి దర్శనం చేసుకున్న ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ సతి సమేతంగా హాజరు కావడం జరిగింది. ఆనాడు కైలాస్ వంశస్థులు కైలాస్ రాజేశ్వరరావు చైర్మన్ గా ఉన్నప్పుడు కైలాసు శ్రీనివాస్ రావు , కైలాస్ లక్ష్మణరావు కైలాస్ వంశస్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖుల అందరికీ కాలభైరవ స్వామి ఆలయ గురించి మరియు దేశవ్యాప్తంగా పర్యటించి ఆలయ అభివృద్ధికి చందాలు వసూలు చేసి అద్భుతమైన ఆలయం నిర్మాణం చేయడం జరిగింది. ఆ తర్వాత ఎందరో ప్రముఖులు ఈ ఆలయానికి హాజరు కావడం జరిగింది .ఈ ఆల యానికి ఇప్పుడున్న కాలభైరవ స్వామి ఆలయం నిర్మాణం కోసం కైలాస్ వంశస్థులు తీవ్రంగా కృషి చేయడం జరిగింది. కైలాసు శ్రీనివాస్ రావు ప్రస్తుత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు మాజీ మంత్రివర్యులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కూడా ఆలయ అభివృద్ధికి చాలా కృషి చేయడం జరిగింది. ఇప్పటికీ కైలాస్ వంశస్థులు ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి సమీపంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పలువురు పట్టభద్రుల ఓటర్ల గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (అల్ఫోర్స్) వూట్కూరి నరేందర్ గారికి మొదటి (1) ప్రాధాన్యతగా మీ అమూల్యమైన ఓటు వేసి అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది..వీరితో పాటు లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు, సిద్ది రాములు, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నగేష్, మాజీ జెడ్పిటిసి సామెల్, మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, బిక్కనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, చింతల శంకర్, మాజీ ఎంపీటీసీ సంతోష్, వెల్లుట్ల సంతోష్ కుమార్, తదితరలున్నారు..

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు







భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో ఈరోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళా శాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా.హవీలా విచ్చేశారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా.కపిలభారతి అధ్య క్షులుగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా జరిగినది. మాతృ భాష పరిరక్షణతో పాటు ఇతర భాషలను గౌరవించాలని డా.హవీలా ఉపన్యాసంలో విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులలో కోయ, కొలామి, ఉర్దూ, బంజారా, తదితర మాతృ భాష గా ఉన్నవారు కవితలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా జరిగిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఇన్చార్జి హిమజా, అధ్యాపకులు జాయ్ కిరణ్, వరాలు బాబు, లక్ష్మిదేవి, బాలాజీ, గోపయ్య తదితరులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్‌కు భవిత కేంద్రాల తోడ్పాటు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లానందు కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత ) జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు.అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడి యాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్‌కు వివరించారు.భవిత పాఠశాల ఆవ రణలో గల పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికా రులను ఆదేశించారు.తదుపరి పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా ఈ సందర్భంగా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రం లో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయం గా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి యొక్క సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం %×ు×% చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యే కంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉ పకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళిక ను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు. కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## కనీస సామర్థ్యాలలో నైపుణ్యాలు పెంపొందింప చేయాలి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ఇంగ్లీష్ మరియు గణితంలో కనీస సామర్థ్యాలలో నైపుణ్యాలు పెంపొందింప చేసి వారి విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ మరియు వేదిక్ మాథ్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, దానిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా ఆచరణలో పెట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు దుమ్మగూడెం మండలం లోని రామచంద్రుని పేట మరియు రేగుబల్లి-2, ఏ జి హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి, ఉద్దీపకం వర్క్ బుక్స్ మరియు వేదిక్ మాథ్స్ సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని లేపి వర్క్ బుక్ లోని సారాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్ గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలు వాటికి సంబంధించిన కృత్యాలు మరియు చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందని, విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకున్నదే గాక తదుపరి ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుగుణంగా ఈ వర్క్ బుక్ ను తయారు చేయడం జరిగిందని, ప్రస్తుతం ఈ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించడం వలన పిల్లలు నైపుణ్యాలు పెంచుకొని వర్క్ బుక్ సంబంధించిన సారాంశాలు చాలావరకు అర్థం చేసుకుం టున్నారని అన్నారు. అనంతరం ఫిజిక్స్ ల్యాబ్ బయో సైన్స్ ల్యాబ్ పరిశీలించి అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తామని అన్నారు. రేగుబల్లి-2 ఏ జి హెచ్ ఎస్ పాఠశాలకు త్రీఫేస్ కరెంటు మరియు సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం ఏమైనా మైనర్ రిపేర్ లో ఉంటే తప్పకుండా చేయిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రామచంద్రుని పేట పాఠశాల హెచ్ఎం బట్టు రాములు , రేగుబల్లి-2 పాఠశాల హెచ్ఎం భారతమ్మ మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్‌లో ఇరుక్కున్న వ్యక్తిని సురక్షితంగా కాపాడిన రెస్క్యూ టీం

**చాకచక్యంగా లిఫ్ట్ ల ఇరుక్కున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు.**

**సీఐ షుకూర్ అభినందించిన స్థానికులు.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం నగరంలోని స్టేషన్ రోడ్ లో గల గ్రాండ్ గాయత్రి హొటల్లో లిఫ్ట్ రిపేర్ చేస్తున్న వ్యక్తి ప్రమాదవశాస్తూ లిఫ్ట్ ను పైనుంచి కిందపడి లిఫ్ట్ లో ఇరుక్కున్నాడు వెంటనే హొటల్ సిబ్బంది స్థానిక పోలీసులకు తెలియజేయడంతో సంఘటన స్థలానికి స్థానిక పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని లిఫ్ట్ లో ఇరు క్కున్న వ్యక్తిని సకాలంలో అందర్నీ అప్రమత్తం చేసి లిఫ్ట్ లో ఇరుక్కున్న వ్యక్తిని బయటకు తీసి108 వాహనం ద్వారా ఆస్పత్రికి పంపించిన ఇంతేజారుగంజ్ సీఐ షుకూర్ ను స్థానికులు చాకచక్యంగా లిఫ్ట్ లో ఇరుక్కున్న వ్యక్తి ప్రాణాలు కాపు నందు కాపాడినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ షు కూర్ మాట్లాడుతూ ప్రమాద పూర్వ పూర్వ వివరాలు తెలుసుకొని హొటల్ యజమాన్యం అనుమతులకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లయితే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ లొంగుబాటు




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ గొత్తికొయ ఏరియా కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయణ రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా ఆలియాస్ జిన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది.ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా తండ్రి హిడ్మా కూడా (ప్రస్తుతం ఇతను జైలులోవున్నాడు) మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో చైతన్య నాట్య మండలి పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరిన కేషా రెండు సంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్‌మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారీ సత్యనారయణ రెడ్డికి ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మావోయిస్టు నాయకత్వం కేషాను ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించడం జరిగింది. 2022 డిసెంబర్ వరకు ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్‌ను (ప్రస్తుతం మహరాష్ట్ర జైలులో వున్నాడు) వివాహం చేసుకోని ఉత్తర బస్తర్ డివిజన్లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయన రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టింది పాల్పడిన నేరాల వివరాల పార్టీలో పనిచేసిన సమయంలో కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యులతో కల్సి పోలీసులపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయబడిన సంఘటనతో పాటు, అబుజ్‌మడ్‌లో ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వనజం కేషే నిందితురాలు. లొంగుబాటుకు గల కారణాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు అకర్షితులుకావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితంగా లొంగుబాటు అయ్యేందుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన వాగ్దనంతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో కేషా లొంగిపోయిందని. పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై 4లక్షల రూపాయల ప్రభుత్వ రివార్డు వున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండల కార్యదర్శిగా పాలెం సుక్కయ్య ఎన్నిక



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

శుక్రవారం చర్లలో మండల పార్టీ ముఖ్యమైన సభ్యులతో చర్లలో పార్టీ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం జరి గింది. దీనికి కామ్రేడ్ పాలెం చుక్కయ్య అధ్యక్షత వహిం చారు. సమావేశానికి ముందు చుక్కయ్య జెండా ఆవిష్కరిం చారు ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవ లంబిస్తున్నాయని ఆయన విమర్శించారు. రైతు పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించి. ఆదుకోలేక పోతున్నాయని ఆరోపించారు. మిర్చి కింటాకు 24 వేల నుండి 9వేలకు పడిపోయిన పట్టించు కోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్వామి నాథన్ సిఫారసుల ప్రకారం కింటాకు 35000 ధర కల్పించి ప్రభుత్వ కొనుగోలు చేయాలని అక్రమ వ్యాపారుల దోపిడీని అరి కట్టాలని రంగారెడ్డి డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన ఉ ధృతం చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా నాయ కులు కెచల కల్పన.డివిజన్ నాయ కులు దాసరి సాయన్న, మునిగిలా శివ ప్రశాంత్, సిమిడి సుజాత. నూతన మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య మాట్లాడుతూ మండలంలో మాస్ లైన్ ఉద్యమం అభివృద్ధికి పాటుపడదామని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పాలెం నాగరాజు తన్నూరి లక్ష్మి , సరళ, కల్లూరు కృష్ణ కల్లూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర వారి సహకారంతో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మదర్ థెరీసా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నందు వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ (షటిల్), 200 మీటర్ రన్నింగ్, ఘనంగా నిర్వహిం చారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు, భద్రాచలం ఎస్ఐ బి.రామకృష్ణ, మదర్ థెరిసా కాలేజ్ కరెస్పాండెంట్ తోటమల్ల వెంకటరమణ, ప్రిన్సిపాల్ బోడెపుడి నాగేశ్వరరావు వారి చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్టు, మెడల్స్, మెమెంటోస్ మరియు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన కోచ్ బత్తుల సత్యనారాయణ కి నెహ్రూ యువ కేంద్ర ధన్యవాదాలు తెలిపింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం నగరంలోని వివాహ మహొత్సవంలో భాగంగా సత్య సాయి కన్వర్షన్ హాల్ మడికొండ లో శిరూప మాధవ కుమార్ గుప్త కుమార్తె వివాహం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

## కాశీ విశ్వనాధుని సన్నిధిలో ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే గంగుల



వరంగల్ బ్యూరో నీలగిరి వార్తల.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌లు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి కాశీ విశ్వనాథ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.మహా కుంభమేళ సందర్భంగా వారు ప్రయాగరాజ్ అలహాబాద్ వద్ద త్రివేణి సంగమంలో గురువారం పుణ్య స్నానాలాచరించి దేశ ఆధ్యాత్మిక రాజధాని, మోక్షానికి పుట్టినిల్లు, హిందువులకు పరమ పవిత్రమైన పురాతన కాశీ పట్టణానికి వారణాసి,బనారస్ చేరుకున్నారు. కాశీ విశ్వనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ,వేద పండితుల ఆశీర్వ చనాలు,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం పవిత్ర గంగానదిలో పడవపై కొద్దిసేపు విహరించారు.కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలి ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగుల తెలం గాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్థిల్లాలి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కాశీ విశ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ అధ్యక్షులు జనహృదయ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండూ నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, తిరిగి అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ విశ్వనాథ స్వామిని ప్రార్థించామని తెలిపారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మరాఠాయోధుడు ఛత్రపతి శివాజీ మహారాష్ట్ర సామ్రాజ్యాన్ని స్థాపించాడు,ఆయన చిన్న తనంలో తల్లి జిజియాబాయి చిన్న నాటి నుంచి భారత రామాయణ గాథలు చెప్పి వీర లక్షణా లను ఉగ్గుపట్టింది. అనతి కాలంలో యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడయ్యాడు. మహారాష్ట్ర సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహాలు పన్నాడు 17 ఏళ్ల వయస్సులో శివాజీ వందల కోటలను తన స్వాధీనంచేసుకున్నారు .ఛత్రపతి శివాజీ పాలన సుదీర్ఘ కాలం యుద్ధాలతో సాగినా ఎప్పుడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలు, పిల్లలు, స్త్రీలకు సహాయం చేశాడు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేశాడు.శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాడు.శివాజీ మహారాజ్ అందరి కోసం పుట్టాడు కాబట్టే అయ్యాన్ని చత్రపతి అని బిరుదు వచ్చింది కావున వారి స్ఫూర్తిగా తీసుకుంటూ ఫిబ్రవరి 19 బుధవారం రోజున శివాజి యుత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12వ డివిజన్ కి సంబందించిన కొంతం.సంగీత్ అద్యక్షతన అత్యంత అట్టహాసంగా కనివిని ఎరగని రీతిగా వివిధ కూడల్లో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 12, 13, 22 మరియు 23వ డివిజన్ల కి సంబందించిన మేర్గు.సాంబయ్య,కందికట్ల విజయ్, కూరపాటి సంపత్,బూర రాము,పెంట కొమురయ్య,రాపోలు సతీష్,కూచన సదానందం,కూచన ఓదెలు,మేర్గు శ్రీరాములు,కందకట్ల రమేష్,వలకట్ల కేశవులు,పెరుక సుధాకర్,%ూ౧% సమ్మద్,క్యాతం శివ,పిండి శివ,జక్కులు సమ్మయ్య,ముంద్రాతి.వెంకటేశ్వర్లు,వంగ.సంపత్ ధర్మపురి.రామారావు, ఆడేపు దేవేందర్, బండారి శ్రీనివాస్ రెడ్డి, గొలుసుల సదానందం, తాళ్లూరి,వినోద్,తిప్పర్తి,కృష్ణ చిలువేరు,నరేష్ బృందం, భీమనాదుల,సాయి బృందం, సాదం,సాయి బృందం కందికట్ల,వసంత్ బృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్

**ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు**





ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి- 21:

జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు.
ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.
ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 21

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు తమ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి కాశీ విశ్వనాథ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.మహా కుంభమేళ సందర్భంగా వారు ప్రయాగరాజ్ (అలహాబాద్)వద్ద త్రివేణి సంగమంలో గురువారం పుణ్య స్నానాలాచరించి దేశ ఆధ్యాత్మిక రాజధాని, మోక్షానికి పుట్టినిల్లు, హిందువులకు పరమ పవిత్రమైన పురాతన కాశీ పట్టణానికి (వారణాసి,బనారస్) చేరుకున్నారు.కాశీ విశ్వనాథ స్వామి వారిని శుక్రవారం ఉదయం వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిర,వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు వెంకటేశ్వర్లు -ఉమా మహేశ్వరి, గుండాల కృష్ణ (ఆర్జేసీ) -కవిత, గంగుల శారద,గంగుల గీతాదేవి,గంగుల సునీత, గంగుల కమలాకర్ -రజిత,శీలం సత్యనారాయణ-లక్ష్మీ, డాక్టర్ జే.ఏన్.వెంకట్-సునీత,పారా నాగేశ్వర్ రావు -సులోచనారాణి, మహంకాళి భుజంగ రాజశేఖర్ -దేవీ స్వరూపారాణి,చీపిరిశెట్టి శంకర్-అరుణలతలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే, సంగిశెట్టి పద్మ, మరికల్ పోత సుధీర్ కుమార్,బోరిగం విజయ్,వద్దిరాజు శ్రీనివాస్, వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు శివ ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, తోట పుష్పలత, మామిడి స్వర్ణలత,గంగుల శ్రేయా, గంగుల జాహ్నవి,గంగుల హరిహరన్ సాయి తదితరులు కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్నారు.వీరంతా విశ్వనాథుడికి ప్రత్యేక చేసి,వేద పండితుల ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం పవిత్ర గంగానదిలో పడవపై కొద్దిసేపు విహరించారు.కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలి: ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగుల తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని,రాష్ట్రం సుభిక్షంగా వర్థిల్లాలి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తమ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి కాశీ విశ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు,జనహృదయ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, తిరిగి అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ విశ్వనాథ స్వామిని ప్రార్థించారు.

## వి-హబ్ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

హనుమకొండ నీలగిరి వార్త.



హనుమకొండ మహిళా సాధికారత దిశగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం, మ్యానుఫాక్చరింగ్ యూనిట్ ను ప్రణాళికతో ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డీఆర్డీఏ, వి-హబ్ అధికారులతో దామెర మండలం ల్యాదెల్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటుకు కలెక్టర్ సమీక్షించారు. ఉదయం ల్యాదెల్ల లో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను వి-హబ్( ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్స్ హబ్ ) ప్రతినిధులు, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధికి, ఉత్పత్తి తయారీకి సంబంధించి వార్షిక ప్రణాళిక ను సమన్వయంతో రూపొందించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అభ్యర్థుల ఎంపికను పూర్తిచేయాలన్నారు. వివిధ శాఖలను సమన్వయంతో పనిచేసేవిధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత కు చేయూత అందించే విధంగా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేయనున్నట్లు పేర్కొన్నారు. పరకాల నియోజకవర్గ పరిధిలోని మహిళా గ్రూపులకు ఏయే అంశాల్లో శిక్షణను నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో శిక్షణానంతరం మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ నెలకొల్పడానికి ఉన్న అవకాశాలను వి-హబ్ సహకారంతో అంచనా వేసేందుకు వి-హబ్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయగా అక్కడ పరిశీలించిన అంశాలను కలెక్టర్ కు వివరించారు. డీఆర్డీఏ, వి-హబ్ ఆధ్వర్యంలో ల్యాదెల్లలో నైపుణ్యాభివృద్ధి, మాన్యుఫాక్చరింగ్ హబ్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో మహిళలకు జ్యూట్ బ్యాగ్స్ తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు.
ఈ సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను, వి- హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహా సజ్జ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## "ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం"..



**చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భక్త జనంలో ఆధ్యాత్మిక చింతనతో పాటు భక్తి భావాన్ని పెంపొందించేందుకు ఈనెల 26న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ లోని హయగ్రీవాచారి గ్రౌండ్స్ లో "ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం" పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం స్టేషన్ రోడ్డులోని గ్రాండ్ గాయత్రి హాలులో సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమ కరపత్రాలను అతిథులతో కలిసి రాకేష్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం రాకేష్ రెడ్డి మాట్లాడుతూ సహస్ర లింగాలతో సహస్ర లింగార్చన, చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సి.ఎస్.రంగరాజన్‌చే సనాతన ధర్మ విశిష్టతపై ప్రవచనం, శ్రీ ప్రణవానంద దాస్ చే గీతాసార ప్రవచనం, తెలుగు భాషాభిమాని జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు చే శివ కవిత్వ ప్రసంగం, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ చే సాహిత్య కళా వైభవ ఉపదేశం, చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య చే యక్షగాన సాహిత్య సందేశం, యువ రచయిత అనంత శ్రీరామ్ దేశభక్తి సందేశం.. పేరిణి కళాకారులచే పేరిణి శివతాండవం ప్రదర్శన, లింగోద్భవ సమయాన సప్త హారతి ఉంటాయన్నారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక, క్రీడా, కళా, సేవా ఇత్యాది రంగాల్లో ఓరుగల్లు విశిష్టతను చాటుతూ కృషి చేస్తున్న విశిష్ట వ్యక్తులకు కాకతీయ పురస్కారం పేరిట అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుందని రాకేష్ రెడ్డి తెలిపారు. ఇంకా సినీ గాయకులు శ్రీకృష్ణ, గేయ రచయిత మాట్ల తిరుపతి, గాయని శిరీష, వ్యాఖ్యాత, సింగర్ సత్యభామ స్వాతి, పల్లె పాటల భిక్షమమ్మ, సింగర్ అనిత యాదవ్ తదితర కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి గురువారం తెల్లవారు జామున 4 గంటల వరకు నిర్విరామంగా కొనసాగే ఈ ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనంలో మహానగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పరమశివుడి అనుగ్రహం పొందాలని రాకేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నిట్ ప్రొఫెసర్ పాండురంగారావు, ప్రముఖ జర్నలిస్టు పల్లె రాములు, కత్తుల అభిషేక్, ఎదులాపురం దీపక్, బిల్డర్ వద్దిరాజు విక్రమ్, విజయ్, రఘు, ఎస్.రవికుమార్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## స్థానికులకు ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తోలుకోవడానికి అనుమతి ఇవ్వాలి

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



స్థానిక సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక అవసరాల కోసం ఇసుక రీచ్ ల వద్ద నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని గతంలో స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని అనుమతి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని ఇసుక కొరత సృష్టించవద్దని ఇసుక రీచ్ ల నుండి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు అనుమతి ఇచ్చినట్లుగానే స్థానికులకు కూడా ఇసుక రీచ్.ల. వద్దనుండి ఇసుక అనుమతి ఇవ్వాలని ఇసుక కొరత కారణంగా చేతివృత్తుల వారు, భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రులు, రాడ్ బెండింగ్, పెయింటింగ్, ఎలక్ట్రీషియన్, పంపింగ్, తదితర కార్మికులు ఉపాధి పని లేకుండా పోయిందని ఇబ్బందులు పడుతున్నారని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇసుక అనుమతి ఇవ్వాలన్నారు. సొంత ఇల్లు కట్టుకునే వారి కలగానే మిగిలిన పరిస్థితులు కనబడుతున్నాయని ఈ పరిస్థితులు పోవాలన్నారు మిర్చి కల్లాలకు రైతులకు ఇసుకను ఉచితంగా తోలుకొనుటకు అనుమతి ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్థానిక అవసరాల కోసం ట్రాక్టర్లలో ఇసుకను తీసుకువెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సీనరేజ్ ట్రాన్స్పోర్ట్ వారి వారి అవసరాలను బట్టి చెల్లించి తీసుకువెళ్తారని స్థానిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తోలుకొనుటకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నూప. పోతయ్య. మండల కార్యవర్గ సభ్యులు. పాల్వంచ రామారావు నూప.తిరుపతిరావు,పాల్వంచ రామారావు, నాని, పెళ్లి భద్రం, పోడియం ఆదిలక్ష్మి, కోడి రెక్కల రాజారావు, ఉప్పులూరి నాగరాజు, తోట శ్రీనివాస్, కానిది శ్రీనివాస్, మడకం శ్రీనివాస్, తాటి శ్రీనివాస్, కట్టం నాగేశ్వరరావు, ఎర్రం వెంకట్రావు, మల్లం నాగేశ్వరరావు, కారం వెంకటేశ్వరరావు, తెల్లం రామ్మూర్తి, కట్ట ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి దశలో తోడ్పాటు అందించాలి



**..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -21:


ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ప్రతి దశలో తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణ పథకం (నిర్మాణం)పై ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల మండల, గ్రామ పంచాయితీ స్థాయి అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులకు అందించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానంలో అద్భుతమైన మార్పులు తీసుకొని రావచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అర్హులకు ఇళ్లు అందేలా చూడాలని, అలాగే వీటి నిర్మాణంపై ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా మరోసారి వెరిఫై చేయడం జరుగుతుందని అన్నారు.
అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు చేరవద్దని, తప్పులు ఏమైనా జరిగితే ముందుగానే చెప్పాలని, ప్రతి దరఖాస్తును ఎవరు వెరిఫై చేస్తున్నారు వివరాలు పక్కాగా రికార్డులలో ఉంటాయని, అనర్హులను అర్హులుగా చూపి ఇండ్లు మంజూరైనట్లు తేలితే చాలా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.
జనవరి 26న ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో లాంఛనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించామని అన్నారు. సొంత జాగా ఉండి ఇల్లు లేని వారు, జాగా ఇండ్లు రెండు లేని వారు, ఆర్.సి.సి. రూఫ్ తో ఉన్నవారు వివరాలతో ఎల్1, ఎల్2, ఎల్3 లుగా మూడు జాబితాలపై అధికారులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. విడతల వారీగా ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.
ఈ శిక్షణా సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని పేదల నుండి భారీగా వసూలు

**బాధితులు నిలదీస్తే చంపేస్తామంటూ బెదిరింపు.**

**ఆర్యవైశ్య వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ లీలలు**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దేశాయ్ పేట శివారులో గల ఎం.హెచ్ నగర్‌లోని ప్రభుత్వ భూములలో, వరంగల్, కాశిబుగ్గలోని వివేకానంద కాలనీకి చెందిన దుబ్బ శ్రీనివాస్ అనే వ్యక్తి సిపిఎం పార్టీ పేరుతో గుడిసెలు వేసి వాటిని తన ఆధీనంలోకి తీసుకొని, అమాయకులైన నిరుపేదలకు వాటిని రిజిస్ట్రేషన్ చేయిస్తానని నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు తీసుకుంటూ, ఒకటే ఫ్లాట్ ని ఇద్దరు లేదా ముగ్గురికి అమ్ముతూ అడిగిన వారినీ ఇంకా అదనంగా ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తేనే వారికి అట్టి ప్లాట్ ను అప్పగిస్తానని, అలా కాకుండా అతడు డబ్బులు తీసుకున్న విషయం ఎవరికైనా చెప్పితే చెప్పిన వారిని చంపుతానంటూ బెదిరింపులకు గురి చేస్తూ ఉన్నాడని, గురువారం నాడు బాధితులు స్థానిక ఇంతే జర్ గంజ్ పోలీస్ స్టేషన్ వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం నాడు సదరు దుబ్బ శ్రీనివాసుని ఆధీనంలోకి తీసుకోనీ విచారణ చేపట్టడం జరిగిందనీ ఇంతేజార్గంజ్ ఇన్స్పెక్టర్ యం ఏ షుకూర్ తెలియజేశారు.

## మీ స్పందనకు 'అభి'వందనం...!- కుమ్మరుల సమస్య పట్ల కార్పొరేషన్ కమిషనర్ కు వినతి

**- సానుకూలంగా స్పందించిన అగస్త్య**



ఖమ్మం నీలగిరి గిరి వార్త బ్యూరో:

కుమ్మరుల సమస్య పట్ల ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సానుకూలంగా స్పందించారు. కొన్నేళ్లుగా ఇల్లందు క్రాస్ రోడ్డులో కుండలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్న తమను ట్రాఫిక్ కు విఘాతం కలుగుతుందనే పేరుతో గత పదిరోజుల క్రితం టీడీపీ ఆఫీసు సమీపంలోని వెజ్ అండ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ కి తరలించారని కానీ అక్కడ వ్యాపారం సరిగ్గా సాగటం లేదని, ఇదే జీవనంగా బతుకుతున్న తమను ఆదుకోవాలని కోరుతూ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ తరుపున పద్మశ్రీ వనజీవి రామయ్య ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా స్పందించిన కమిషనర్ పటేల్ స్టేడియంకు అనుకుని ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న రైతు మార్కెట్ దగ్గర స్థలంలో కుండలు అమ్ముకోడానికి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అక్కడ వారి వ్యాపారం నిర్వహించుకోవచ్చని సూచించారు. దీంతో కుమ్మరులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సమస్యకు వెంటనే పరిష్కారం చూపిన కమిషనర్ కు 'అభి'వందనం తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బాధ్యులు తిగుళ్ల వెంకటరమణ, కానుగుల రాధాకృష్ణ, నాంపల్లి పాపారావు, ఖమ్మంపాటి రమేష్, కోళ్లూరి పరుశురాములు, దరిపల్లి కిరణ్, చేతరాజుపల్లి చంద్రశేఖర్, కొత్తపల్లి సరవయ్య, ప్రకాశ్ నగర్ కు చెందిన కుమ్మరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరుగా అందించడం పై అవగాహన కల్పించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే.**

**56 వ డివిజన్ లో స్వచ్ఛ సర్వేక్షన్- 2024 అవగాహన కార్యక్రమం**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తడి పొడి చెత్తను వేరుగా అందించడం పై అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ -2024 అవగాహన కార్యక్రమంలో భాగంగా 56 వ డివిజన్ గోపాల్ పూర్ లో తడి పొడి చెత్తను వేరు చేసి అందించడం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన శానిటరీ సిబ్బందికి శిక్షణ తదితర అంశాల అవగాహన కోసం గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ ముఖ్య అతిథి గా హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సమగ్ర శానిటేషన్ నిర్వహణ లో భాగం గా తడి పొడి చెత్తను అందజేయడం, సేకరించడం పై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి చైతన్యం కలిగించాలని తడి పొడి చెత్తను కలిపి అందించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు తెలియజేయాలని, రిసోర్స్ పర్సన్ లు వారి పరిధి లోగల నివాస గృహాల ప్రజలకు తడి చెత్త ద్వారా కంపోస్టు తయారీ విధానాన్ని వివరించి ప్రోత్సహించడం ద్వారా పరోక్షం గా డంప్ యార్డు లకు చేరే తడి చెత్త పరిమాణాన్ని తగ్గించ వచ్చునని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా. రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్ ఎంహెచ్ఓ డా. రాజేష్ టిఎంసి రమేష్ సూపర్వైజర్లు నరేందర్ భాస్కర్ వావ్ ప్రతినిధి పవన్ సానిటరీ ఇన్స్పెక్టర్లు ఆర్పీలు డి ఆర్ సి సి సెంటర్ల సిబ్బంది ఎస్ఎల్ఎఫ్ టిఎల్ఎఫ్ ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.